ఈనాడు సూర్యాపేట

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16 పేజీలు

జగదీశం.. అభివృద్ధికి ఆదేశం



మిషన్ భగీరథ పనుల వద్ద పైపులైనును పరిశీలిస్తున్న మంత్రి

ఇమాంపేట సమీపంలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను మంత్రి జగదీష్‌రెడ్డి.. జిల్లా పాలనాధికారి సురేంద్రమోహన్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. - 2లో

ప్రణాళికతో విజయం



ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న టీఎస్‌పీఎస్సీ సభ్యుడు వివేక్. ఛాయాచిత్రంలో జిల్లా ఎస్పీ తదితరులు

ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం మీ సొంతమవుతుందని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు టి.వివేక్ అన్నారు. సోమవారం సూర్యాపేటలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పోటీ పరీక్షల ప్రణాళిక' అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఉద్యోగార్థులను ఉద్దేశించి మాట్లాడారు. - 2లో

ఆదాయం నేలచూపులు

ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో తగ్గిన రిజిస్ట్రేషన్ల రాబడి

ఈనాడు, సూర్యాపేట :

పెద్ద నోట్ల రద్దు ప్రభావం నుంచి ప్రభుత్వానికి అత్యధికంగా రెవెన్యూ తెచ్చిపెడుతున్న రిజిస్ట్రేషన్ శాఖ ఇంకా బయటపడలేక పోతోంది. గతంతో పోలిస్తే ఆశించినంత నగదు సరఫరా లేకపోవడం, బ్యాంకుల్లో ఖాతాల లావాదేవీలపై ఆంక్షలు తదితర కారణాలు రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గడానికి కారణాలుగా అధికారులు పేర్కొంటున్నారు. భారీ మొత్తం పెట్టి ఏదైనా భూములు క్రయ విక్రయాలు చేయడానికి చేతిలో నగదు లేకపోవడమూ ఈ ఆదాయం మందగించడానికి మరో కారణం. ఈ ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల (ఏప్రిల్ నుంచి జులై వరకు) రాబడి గతేడాదితో పోలిస్తే ఉమ్మడి జిల్లాలోని మొత్తం 15 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో సగటున రూ. 5.63 కోట్ల మేర తగ్గింది. ఒక్క భువనగిరి, యాదగిరిగుట్టల్లోనే దాదాపు గతేడాది లక్ష్యంలో దాదాపు రూ. నాలుగు కోట్ల మేర తగ్గింది. దీన్ని బట్టి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. పెద్ద నోట్లు రద్దు అయి

మందకొడిగా క్రయవిక్రయాలు

నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల పరిధిలో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుండగా... ప్రస్తుతం కార్యాలయాల్లో క్రయవిక్రయాలు మందకొడిగా సాగుతున్నాయి. గతేడాది నవంబరు 8న జరిగిన పెద్దనోట్ల రద్దు తర్వాత యాదాద్రి జిల్లాలోని భువనగిరి, యాదగిరిగుట్ట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆదాయం మిగిలిన వాటితో పోలిస్తే చాలా తగ్గింది. గతేడాది తొలి నాలుగు నెలలతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో భువనగిరిలో రూ. 1.85 కోట్లు, యాదగిరిగుట్టలో రూ. 2.43 కోట్ల ఆదాయం తగ్గింది. మరోవైపు దేవరకొండ, నిడమనూరు, రామన్నపేట, సూర్యాపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల రాబడి గతేడాదితో పోలిస్తే పెరగడం విశేషం.



కొనుగోళ్లకు నగదు సర్దుబాటు కాకపోవడమే కారణం

దాదాపు పది నెలలు కావస్తున్నా ఆ ప్రభావం ఇంకా ఈ శాఖ పరిధిలో కొనసాగుతుందనడానికి రాబడి తగ్గదలే నిదర్శనం. రాజధాని హైదరాబాద్‌కు దగ్గరగా ఉండటం, మూడు జిల్లాల మీదుగా హైదరాబాద్ - విజయవాడ రహదారి, అద్దంకి - నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారి వెళ్తుండటంతో స్థిరాస్తి వ్యాపారం ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ క్రయవిక్రయాలు జోరుగా సాగుతుంటాయి. దీనివల్ల రిజిస్ట్రేషన్ శాఖకు గణనీయమైన ఆదాయం సమకూరేది.

స్థిరాస్తి వ్యాపారం తగ్గింది

పెద్ద నోట్ల రద్దు ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాం. రాబడి తగ్గడానికి ప్రధాన కారణం ఇదే. ప్రస్తుతం వానాకాలం సీజన్ నడుస్తుండటంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. స్థిరాస్తి వ్యాపారం గతంతో పోలిస్తే జిల్లాలో తగ్గింది. దీంతో సహజంగానే ఇవన్నీ రాబడిని ప్రభావితం చేశాయి. వీటికి తోడు కొంతకాలంగా సాంకేతిక సమస్యలూ (మిగతా 7లో)

దస్తావేజులదీ అదే తీరు

పెద్ద నోట్ల రద్దుకు ముందు గత ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో 53,611 రిజిస్ట్రేషన్ దస్తావేజులు రాగా... 2017 జులై మాసం ముగిసే నాటికి 41,853 రిజిస్ట్రేషన్లు మాత్రమే నమోదయ్యాయి. ఇప్పుడిప్పుడే నగదు చెలామణీ మునుపటి స్థాయిలోకి వస్తుండటంతో వచ్చే నాలుగైదు నెలల్లో రాబడి పెరిగే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు 'ఈనాడు'కు వెల్లడించాయి.

పటిష్ఠ పహారా

- వినాయక నిమజ్జనం, బక్రీద్ సందర్భంగా భారీ బందోబస్తు
- 500 నిఘా నేత్రాలు, 1500 మంది సిబ్బంది వినియోగం
- 'ఈనాడు'తో ఎస్పీ పరిమళ



సూర్యాపేటలోని సద్దుల చెరువు

సూర్యాపేట: వినాయక నిమజ్జనం, బక్రీద్ పర్వదినాలు వరుసగా వస్తున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరిమళ హణ నూతన్ తెలిపారు. ఇప్పటికే మండల, డివిజన్, జిల్లాస్థాయిల్లో శాంతి సమావేశాలు నిర్వహించామన్నారు. నిమజ్జన యాత్రలో పాల్గొనే వారు మద్యం తాగరాదని సూచించారు. వినాయక నిమజ్జనం, బందోబస్తు ఏర్పాట్లపై ఆమె 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

2,700 విగ్రహాలు... "ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా 23 మండలాల్లో 2,700 విగ్రహాలు ఏర్పాటయ్యాయి. ముఖ్యంగా సూర్యాపేట పట్టణం, కోదాడ, హుజూర్‌నగర్, మేళ్లచెరువు మండల కేంద్రాల్లో అధికంగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. వీటి నిమజ్జనానికి ఆరు ప్రాంతాల్లో అన్ని శాఖల సాయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. ముఖ్యంగా మఠంపల్లి వద్ద కృష్ణానది, మూసీ ప్రాజెక్టు, పాలేరు, కోదాడ పెద్దచెరువు, దోసపాడు (మిగతా 7లో)

పాలకుల వల్లే..



నాగార్జునసాగర్ జలాశయం వద్ద నిరసన కార్యక్రమంలో సంఘీభావం తెలుపుతున్న సీపీఎం నేతలు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి తదితరులు

పాలకుల అసమర్థత వల్లే రాష్ట్రంలోని జలాశయాలు నీళ్లు లేకుండా ఎండిపోయాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. అల్మట్టి జలాశయం నుంచి సాగర్‌కు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాగార్జునసాగర్ డ్యాం వద్ద ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ., ఖమ్మం జిల్లాలకు చెందిన కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

- ప్రధాన సంచిక, జిల్లా 16లో

అలీషా పనే!



- అలీషా గ్యాంగుపై పోలీసుల కన్ను
- సిగరెట్ల దొంగల కోసం కొనసాగుతున్న వేట
- అంతర్రాష్ట్ర ముఠాల ప్రమేయంపై ఆరా

చౌటుప్పల్ గ్రామీణం, న్యూస్‌టుడే: రూ. 4.10 కోట్లు విలువచేసే సిగరెట్ల దోపిడీలో అలీషా గ్యాంగు హస్తం ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. గతంలో కూడా ఈ గ్యాంగు ఈ తరహా దోపిడీ చేసింది. ఈనేపథ్యంలో ఆ గ్యాంగు కార్యకలాపాలపై పోలీసులు ఆరాతీస్తున్నారు. ఈనెల 20 తేదీన హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రూ. 4.10 కోట్లు విలువ చేసే సిగరెట్ల అపహరణ కేసు రాష్ట్రంలోనే సంచలనం రేకెత్తించింది. ఈ భారీ దారి దోపిడీ కేసును ఛేదించేందుకు రాచకొండ కమిషనరేట్ పోలీసులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. ఘటన జరిగి వారం రోజులు దాటినా దుండగులకు సంబంధించిన ఆధారాలు చిక్కలేదు. ఇది కచ్చితంగా అంతరాష్ట్ర ముఠాల ప్రమేయమేనని పోలీసులు భావిస్తున్నారు. దుండగులు మొదట చోరీకి యత్నించింది హయత్ నగర్ ఠాణా పరిధిలోని పెద్దఅంబర్‌పేట్ వద్ద కాగా. . కంటైనరు (లారీ)లోని సిగరెట్లను మాయం చేసింది చౌటుప్పల్ ఠాణా పరిధిలో. దీంతో ఇరు ప్రాంతాల పోలీసులు దుండగుల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

పక్కా సమాచారంతోనే..

ముషీరాబాద్ నుంచి చిత్తూరు జిల్లా రేణిగుంటకు వెళ్తున్న కంటైనరును పక్కా సమాచారంతోనే దుండగులు హైజాక్ చేసి దోపిడీ చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు. కంటైనరు బయలుదేరిన ముషీరాబాద్‌లోని కోస్టల్ రోడ్ వేస్ ట్రాన్స్‌పోర్టు నుంచి జాతీయ రహదారి వెంట ఉన్న సీసీ ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. చౌటుప్పల్ మండలం కైతాపురం వద్ద కంటైనరును దుండగులు వదిలి.. మరో లారీలో వెళ్లే దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి. రాత్రివేళ కావడం, సీసీ కెమెరాలు దూరంగా ఉండటంతో లారీ నెంబరు సరిగ్గా కనిపించలేదు. ముషీరాబాద్ నుంచి అంబర్‌పేట వరకు ఓ ఇన్నోవా కారు వెంట రావడం సీసీ కెమెరాల్లో గుర్తించారు. కాగా.. నిందితులు ఆ కారులోనే వచ్చారా అనే కోణంలో (మిగతా 7లో)

ఆర్టీసీకి ఆదాయం.. ప్రయాణికులకు సౌకర్యం



జిల్లాకు పెరగనున్న బస్సులు

నూతన రూట్లకు పర్మిట్లు

నల్గొండ గ్రామీణం, న్యూస్‌టుడే: నల్గొండ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని డిపోల నుంచి ఏపీతో పాటు ఇతర రాష్ట్రాలకు బస్సు సర్వీసులను నడిపే అవకాశం వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కువగా ఆంధ్ర ప్రాంతం నుంచి తెలంగాణకు బస్సులు నడిపే వారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీకి నూతనంగా 221 బస్సులు ఇతర రాష్ట్రాల్లో నడిపించేలా పర్మిట్లు వచ్చాయి. రీజియన్‌కు 20 వరకు కొత్త రూట్లలో బస్సులు ఏర్పాటు చేసే వీలు కలుగనుంది. దీనివల్ల నల్గొండ రీజియన్‌కు ఆదాయం పెరగనుంది. ఫలితంగా జిల్లాకు మరిన్ని కొత్త బస్సులు వస్తాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతం నుంచి తెలంగాణాకు 85 శాతం వరకు, తెలంగాణ నుంచి ఆంధ్ర ప్రాంతానికి 15 శాతం వరకు బస్సులు నడిపే వారు. ఆదాయం గురించి రెండు ప్రాంతాల వారికి ఏమంత పట్టింపులుండేవి కావు. విభజన తర్వాత ఇరు ప్రాంతాల అధికారులు ఆదాయంపై దృష్టి సారించారు. ఈ తరుణంలో రెండు రాష్ట్రాల ఆర్టీసీ యాజమాన్యాలు ఒక నిర్ణయానికి వచ్చాయి.

పెరుగనున్న ఆదాయం

ఆర్టీసీ నల్గొండ రీజియన్‌కు రోజు రూ.80 లక్షల ఆదాయం వస్తుంది. కొత్త రూట్లలో బస్సులను నడిపిస్తే మరింత ఆదాయం పెరగనుంది. మిర్యాలగూడ తప్ప అన్ని డిపోలు నష్టాలలోనే నడుస్తున్నాయి. బస్సుల సంఖ్య పెరిగితే కొంత వెసులుబాటు దొరకనుంది. టీఎస్‌ఆర్టీసీకి నూతనంగా 221 రూట్లలో బస్సులు నడిపే అవకాశం వచ్చింది. ఈ నైపథ్యంలో నల్గొండ రీజియన్‌కు 20 కొత్త రూట్లకు బస్సులు తిప్పే అవకాశం త్వరలో రానుంది. దీనికి కావాల్సిన పర్మిట్ల కోసం అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

త్వరలో నూతన రూట్లకు బస్సులు నడిపే అవకాశం

కొత్త బస్సులు జిల్లాలోని కేటాయించిన డిపోల ద్వారా హైదరాబాదు మీదుగా ఆయా ప్రాంతాలకు వెళతాయి. దీనివల్ల ఆదాయం అధికంగా వస్తుందని అధికారులు భావిస్తున్నారు.


- మిర్యాలగూడ నుంచి గోవాకు రెండు రాజధాని ఏసీ బస్సులను నడుపుతారు.
- నార్కట్‌పల్లి నుంచి కర్నాటక రాష్ట్రం లింగసూరు వరకు.
- జిల్లా నుంచి మహారాష్ట్రకు.

కొత్త సర్వీసులు ఇలా...

- సూర్యాపేట నుంచి రాజమహేంద్రవరానికి రెండు బస్సులు నడుపుతున్నారు.
- కోదాడ నుంచి రాజమహేంద్రవరానికి నాలుగు బస్సులు నడుపుతున్నారు.
- సూర్యాపేట నుంచి హైదరాబాదు మీదుగా రాజమండ్రికి బస్సు సౌకర్యం.
- జిల్లా నుంచి బాపట్లకు
- జిల్లా నుంచి కర్ణాటక రాష్ట్రం రాయచూరుకు.
- జిల్లా నుంచి సోలాపూర్‌కు బస్సులు నడుపుతారు.

నూతన రూట్లలో బస్సులు నడిపే అవకాశం వచ్చింది..:

విజయకుమార్, నల్గొండ ఆర్టీసీ ప్రాంతీయ అధికారి



ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయం వల్ల కొత్త రూట్లలో బస్సులను నడిపే అవకాశం వచ్చింది. కొత్తగా బస్సులు కూడా రానున్నాయి. గోవాకు రెండు రాజధాని ఏసీ బస్సులను నడుపుతాం. ఆ బస్సులు తయారీలో ఉన్నాయి. ఆదాయం కూడా పెరుగుతుంది. ఇతర రాష్ట్రాలకు వెళ్లే బస్సులు వయా హైదరాబాదు మీదుగా వెళ్తాయి.

పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి

పెన్‌పహాడ్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఆటంకంగా మారిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని (టీటీయూ) తెలంగాణ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టపల్లి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని మాచారం, ఎస్సీకాలనీ, గూడెపుకుంట తండా, నూర్జహాన్‌పేట తదితర గ్రామాల్లో పర్యటించి టీటీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడిన కామన్ సర్వీసు రూల్స్‌పై ఉన్న కోర్టు కేసులను తొలగింపజేయాలన్నారు. రానున్న దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో టీటీయూ జిల్లా అధ్యక్షుడు బచ్చుపల్లి శంకర్‌రావు, మండల కమిటీ అధ్యక్షుడు జి.శ్రీనివాస్, నరేష్, ఉదయ్‌కుమార్, నాగయ్య, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



టీటీయూ సభ్యత్వం అందజేస్తున్న రాధాకృష్ణ

ఎస్ ఫౌండేషన్‌తో వెలుగులు నింపుతాం

కోటపహాడ్(ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే: ఎస్ ఫౌండేషన్ ద్వారా ముున్ముందు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వెలుగులు నింపుతామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత అన్నారు. సోమవారం మండలంలోని కందగట్ల, నెమ్మికల్, ఆత్మకూర్(ఎస్), ఏపూర్, తుమ్మలపెన్‌పహాడ్, కోటపహాడ్ ఉన్నత పాఠశాలలు, నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాలల్లో పర్యటించి ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాతపుస్తకాలను, సంచులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, పక్కా భవనాలు, హరితహారంతో పాఠశాలల్లో మొక్కల పెంపకం తదితర సౌకర్యాలు సమకూరాయన్నారు. కోటపహాడ్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ, తాగునీటి ప్లాంటు మంజూరుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. ఎంపీపీ కసగాని లక్ష్మి, సూర్యాపేట మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కాకి కృపాకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో తెరాస నాయకుడు దామిడి రమేష్‌రెడ్డి, సర్పంచులు గోపగాని సత్యం, బొడ్డు వెంకన్న, బోడ దేవులీ, ముద్దం విజయలక్ష్మి, బెల్లంకొండ మంగమ్మ, కొచ్చర్ల సునీత, ఎంపీటీసీ సభ్యులు కన్నోజు వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాసరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టరు కానాల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కోటపహాడ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత

రాయినిగూడెం గ్రామ కార్యదర్శి సస్పెండ్

రాయినిగూడెం(సూర్యాపేట గ్రామీణం), న్యూస్‌టుడే: రాయినిగూడెం పరిధిలోని 505/ఈ2 సర్వేనెంబరులో 285 చదరపు గజాల్లో అక్రమ కట్టడాన్ని అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిసింగ్ సస్పెండ్‌కు గురయ్యారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని పంచాయతీరాజ్ కమిషనరేట్ నుంచి సస్పెండ్ చేసినట్లు శనివారం ఉత్తర్వులు అందాయని సూర్యాపేట ఎంపీడీవో నాగిరెడ్డి సోమవారం తెలిపారు. హరిసింగ్ సస్పెండ్ కావడంతో రాయినిగూడెం గ్రామ కార్యదర్శిగా సంజీవకు, ఇమాంపేట గ్రామ కార్యదర్శిగా ప్రదీప్‌కుమార్‌లకు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	84–00	85–00
రిటైల్	99–00	100–00
డ్రెస్డ్	139–00	145–00
స్కిన్‌లెస్	163–00	170–00

నియోజకవర్గానికి రూ.1250 కోట్ల నిధులు తెచ్చా

మంత్రి జగదీష్‌రెడ్డి

టేకుమట్ల(సూర్యాపేట గ్రామీణం), న్యూస్‌టుడే: సూర్యాపేట నియోజకవర్గం అభివృద్ధికి రూ.1250 కోట్ల నిధులు తీసుకొచ్చానని విద్యుత్తు శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం టేకుమట్లలో గ్రామ సర్పంచి కోల సైదమ్మ, మాజీ సర్పంచి ఉప్పు శ్రీనివాసారావు, 200 మంది కార్యకర్తలు మంత్రి సమక్షంలో తెరాసలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దామోదర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.3 కోట్లు నిధులు వస్తే రూ.16 లక్షలు మాత్రమే అభివృద్ధి పనులకు ఖర్చు చేశారని ఆరోపించారు. టేకుమట్లలో త్వరలో సీసీరోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయిస్తానని హామీనిచ్చారు. తెరాస ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలులు చేసింది ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం టేకుమట్ల గ్రామంలో 64 యూనిట్ల గొర్రెలను యాదవులకు పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాలలో రూ.10 లక్షల వ్యయంతో సైన్స్‌ల్యాబ్ గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వట్టే జానయ్య, ఏఎంసీ ఛైర్మన్ వై.వెంకటేశ్వర్లు, ఎస్‌బీసీఎస్ ఛైర్మన్ పి.నర్సయ్యయాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు మోదుగు నాగిరెడ్డి, ముదిరెడ్డి అశోక్‌రెడ్డి, గండూరి ప్రకాష్, గుడిపూడి వెంకటేశ్వరరావు, బడుగుల లింగయ్య యాదవ్, కెక్కిరేణి నాగయ్యగౌడ్, ఈదుల యాదగిరి, అధికారులు నర్సింహరెడ్డి, కృష్ణమూర్తి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్లలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

మిషన్ భగీరథ పనుల పరిశీలన

ఇమాంపేట(సూర్యాపేట గ్రామీణం), న్యూస్‌టుడే: ఇమాంపేటలో జరుగుతున్న మిషన్‌భగీరథ పనులను సోమవారం రాష్ట్ర విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి, కలెక్టర్ కె.సురేంద్రమోహన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. 70కేఎల్, జీఎల్‌బీఆర్, డబ్ల్యూపీసీ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. మంత్రి వెంట ఏఎంసీ ఛైర్మన్ వై.వెంకటేశ్వర్లు, ఎంపీపీ వట్టే జానయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మిషన్ భగీరథ ఈఈ మధుబాబు, అధికారులు ఉన్నారు.

ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం సొంతం: టి. వివేక్

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: రానున్న ఉద్యోగ ప్రకటనలకు అభ్యర్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం మీ సొంతమవుతుందని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు టి.వివేక్ అన్నారు. సోమవారం పట్టణంలో ఎస్వీ డిగ్రీ కళాశాలలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీస్ నిర్వహించిన పోటీ పరీక్షల ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ పరిమళ హణ నూతన్, కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనాన్ని వివేక్ స్వీకరించారు. అనంతరం కళాశాల ఆడిటోరియంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం. సీతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగాలు తక్కువగా ఉన్నాయని, వాటికి పోటీపడే అభ్యర్థులు అధికంగా ఉన్నారని అపోహకు లోనుకావొద్దన్నారు. ఉద్యోగం అనేది ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శశిధర్, ఎంఏ సత్తార్, కళాశాల అధ్యాపక బృందం ఎన్‌సీసీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జ్యోత్స్న, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టి.వివేక్

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

మఠంపల్లి, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి ఖోఖో పోటీలకు అల్లీపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు సీవీ రావు, పీఈటీ వి.మైసయ్య సోమవారం తెలిపారు. ఈనెల 27న నల్గొండ డాన్‌బాస్కో పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి గ్రామీణ ఒలింపిక్స్ పోటీల్లో బి.కల్పన, బి.సింధు, బి.కల్యాణి, బి.శిరీష, ఎస్‌కే కరిష్మా, కె.మౌనిక, బి.నితిన్ ప్రతిభ కనబరచి రాష్ట్ర జట్టులో పాల్గొనేందుకు అర్హత సాధించారన్నారు. అథ్లెటిక్స్ బాలికల విభాగంలో భూక్యా కల్పన లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. బిల్యానాయక్‌తండా జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులు డి.వంశీ, డి.దివ్య జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కె.బాబు, పీఈటీ సీతారాంరెడ్డి తెలిపారు.


తిరుమలగిరిలో టాస్క్‌ఫోర్స్ దాడులు

తిరుమలగిరి, న్యూస్‌టుడే: సోమవారం ఉదయం వరంగల్ కమిషనరేట్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోదాలు నిర్వహించారు. సంతోష్ రైస్ ఇండస్ట్రీస్ యజమాని యిమ్మడి సోమనర్సయ్య ఇంట్లో జనగామ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. గతంలో పలుమార్లు పీడీఎస్ బియ్యం విషయంలో కేసులు నమోదు కావడంతో తనిఖీలు చేసినట్లు తెలిసింది. పూర్తివివరాలు కమీషనర్ వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. దాడులలో ఏసీపీలు శోభన్‌కుమార్, మురళీధర్, సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.



బియ్యం వ్యాపారి ఇంట్లో పోలీసుల సోదాలు

అమలుకు దూరంగా ఈ-పాస్



దుకాణంలో ఎరువుల బస్తాలు

అమలులో జాప్యం.. ఇంకా అందని యంత్రాలు

పాత పద్ధతిలోనే ఎరువుల విక్రయాలు

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే:

ఎరువుల విక్రయాల్లో అక్రమాలను నియంత్రించేందుకు ఉద్దేశించిన ఈ-పాస్ యంత్రాల వినియోగం ఇంకా జిల్లాలో అందుబాటులోకి రాలేదు. వాటి అమలులో తీవ్ర జాప్యం ఏర్పడుతోంది. రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎరువులపై భారీగా రాయితీ ఇస్తోంది. ఎరువుల విక్రయాలపై పర్యవేక్షణ, నిఘా లేకపోవడంతో దశాబ్దాలుగా ఎరువులు నల్ల మార్కెట్‌కు తరలుతున్నాయి. ఈ అక్రమాలను నియంత్రించేందుకు ప్రభుత్వం ఈ-పాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలని నిర్ణయించింది. ఈ విధానంతో ఎరువులు పక్కదారి పట్టకుండా అవసరం ఉన్న వారికే అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ-పాస్ యంత్రాలను అమలు చేయాలనే పట్టుదలతో ఉంది. ఈనెలాఖరు వరకు ఈ-పాస్ యంత్రాలు వినియోగంలోకి తేవాలన్న ఆదేశాలను వ్యవసాయశాఖ అధికారులు పట్టించుకున్నట్లు కనిపించడం లేదు.

ఖరీఫ్ సీజన్ నుంచి ఈ పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలన్న ప్రభుత్వ నిర్ణయం జిల్లాలో అమలు కావడంలేదు. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, భూసార పరీక్షల నివేదికను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసిన తదుపరి ఎరువుల విక్రయాలు చేపట్టాల్సి ఉంది. దీంతో ఎరువు అవసరం ఉన్న రైతుకు ఎంత భూమి ఉంది, ఎంత ఎంత ఎరువు అవసరం ఉందో తెలిసిపోతుంది. ఈ వివరాలతో ఎరువును కొన్న రైతు వివరాలు వెంటనే ఈ-పాస్ ద్వారా కేంద్ర ప్రభుత్వ సర్వర్‌కు సమాచారం ఎప్పటికప్పుడు చేరుతుంది. నిజమైన రైతు ఎరువును కొనుగోలు చేసిన పక్షంలోనే ఎరువుల కంపెనీకి రాయితీ జమ అవుతుంది. ఇలా అక్రమాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా ఇంకా ప్రారంభం కాలేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు. నేటికి ఎరువుల దుకాణదారులు పాత పద్ధతిలోనే ఇంకా ఎరువుల విక్రయాలను కొనసాగిస్తున్నారు. దీంతో ఎరువులపై ప్రభుత్వం అందిస్తున్న భారీ రాయితీ పక్కదారి పడుతోంది. ఈ-పాస్ విధానం పక్కాగా అమలు పర్చిన పక్షంలో నిజమైన రైతులకు, ప్రభుత్వానికి ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. ఈ విషయమై జిల్లా వ్యవసాయ అధికారి హరినాథ్‌బాబును వివరణ కోరగా ఈ-పాస్ యంత్రాల ఏర్పాటుకు గడువులేదన్నారు. ఇప్పటికే ఈ విషయమై కోరమండల్ కంపెనీ ప్రతినిధులు వ్యాపారులకు శిక్షణ ఇచ్చారని చెప్పారు. యంత్రాలు సరఫరా కాగానే వ్యాపారులకు అందజేస్తామన్నారు.

గణాంకాలు ఇవి...

జిల్లా వ్యాప్తంగా ఎరువులు విక్రయాలు పాత పద్ధతిలోనే కొనసాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 90 ఎరువుల దుకాణాలు ఉన్నప్పటికి ఒక్క దుకాణంలో ఈ-పాస్ యంత్రం ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఏటా రబీ, ఖరీఫ్ సీజన్లలో జిల్లా వ్యాప్తంగా సుమారు 3,25,000 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులు వినియోగిస్తున్నట్లు అంచనా. జిల్లాలోని రైతులు తమ పంట పొలాలకు డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు, యూరియా, పొటాష్, సూపర్ ఫాస్పేట్‌ను పైరును బట్టి వినియోగిస్తుంటారు. జిల్లా వ్యాప్తంగా 1,0,4,878 హెక్టార్ల విస్తీర్ణంలో సాగుకు అనుకూలమైన భూములు ఉన్నాయి. ఏటా 94,726 ఎకరాల్లో పలు పంటలను రైతులు సాగుచేస్తున్నారు. గత రబీ సీజన్‌లో 1,58,773 మెట్రిక్ టన్నుల ఎరువులను విక్రయించారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి: కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించి మాట్లాడారు. ప్రజా సమస్యలపై అధికారులు ఉదాసీనతతో ఉండొద్దని అధికారులకు సూచించారు. తమ సమస్యలు పరిష్కరించబడతాయనే అధికారులను ప్రజలు సంప్రదిస్తారని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు పని చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి లబ్ధిదారులతో పాటు గొర్రెలను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో జేసీ డి.సంజీవరెడ్డి, డీఆర్వో పి.యాదిరెడ్డి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో ప్రజావాణి ద్వారా ఆర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ కె.సురేంద్రమోహన్

వందశాతం ఓడీఎఫ్ గ్రామాలను ప్రకటించాలి

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్‌లో భాగంగా అక్టోబరు 1 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లోని 2500 వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారికి నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్ అన్నారు. సోమవారం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో దూరదృశ్య మాధ్యమ కార్యక్రమాన్ని నిర్వహించారు. మరుగుదొడ్లు మంజూరైన వివరాలను అంతర్జాలంలో ఉంచాలన్నారు. ఈ నెల 30 వరకు 20 వేల వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీలలో సర్పంచులు, ఎంపీటీసీలను భాగస్వాములను చేస్తూ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డబ్బులు తీసుకొని మరుగుదొడ్లు కట్టకుండా వదిలేసిన లబ్ధిదారులు వెంటనే నిర్మించుకోవాలని సూచించారు.

గ్రామ సమన్వయ కమిటీలు ప్రకటించాలి

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబరు 1 నుంచి ఏర్పాటు చేసే గ్రామ సమన్వయ కమిటీలను అర్హులైన రైతులను ఎంపిక చేయాలని కలెక్టర్ కె.సురేంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న దసరా కానుక చీరల పంపిణీ చేపట్టిందని, జిల్లాలోని రేషన్‌దుకాణాల ద్వారా 18 ఏళ్లు నిండి తెల్ల రేషన్ కార్డులు కలిగిన మహిళలకు చీరలు అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో ఎస్.కిరణ్‌కుమార్, డీఎస్వో అనురాధ, డీఏవో జ్యోతిర్మయి, సీసీవో సుబ్బారావు, పరిశ్రమల శాఖాధికారి బాబురావు, అటవీశాఖ అధికారిణి ప్రవీణ, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మట్టపల్లిలో నిమజ్జనాలకు ఏర్పాట్లు షురూ



మట్టపల్లి(మఠంపల్లి), న్యూస్‌టుడే: మట్టపల్లి క్షేత్రంలోని కృష్ణానది వద్ద గణనాథుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పాలక మండలి, దేవాదాయ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నాయి. మంటపాలు ఏర్పాటుచేసిన మూడో రోజు ఆదివారం నుంచే విగ్రహాలను నిమజ్జనం కోసం తరలిస్తుండడంతో బాలాజీ ఘాట్ వద్ద ముందస్తు చర్యల్లో భాగంగా 4 పడవలు, 10 మంది గజ ఈతగాళ్లను సోమవారం నుంచి సిద్ధంగా ఉంచుతున్నట్లు ఛైర్మన్ చెన్నూరు మట్టపల్లిరావు, ఈవో బాధ్యతలు నిర్వర్తిస్తున్న తహసీల్దారు పి.యాదగిరి చెప్పారు. విద్యుద్దీపాలను ఇప్పటికే ఏర్పాటు చేశారన్నారు. తొమ్మిదో రోజు వందల సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశాలున్నందున బారికేడ్లను కూడా నిర్మిస్తున్నామన్నారు. అవసరాన్ని బట్టి క్రేన్ సహాయంతో నిమజ్జనాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

మట్టపల్లి కృష్ణానది వద్ద నిమజ్జనాలు జరిగే ప్రదేశంలో పడవలతో సిద్ధంగా ఉన్న గజ ఈతగాళ్లు

'ఈనాడు' కథనానికి స్పందన

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

చిలకలగుట్టను పరిశీలించిన మైనింగ్, రెవెన్యూ అధికారులు

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిలకలగుట్టలో నిర్వహిస్తున్న క్రషర్‌క్వారీ ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు విజయలక్ష్మి, మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ ఏ.శేఖర్‌లు క్వారీ యజమానులకు హెచ్చరించారు. సోమవారం 'ఈనాడు' మినీలో ప్రచురితమైన 'పల్లె గుండెల్లో పేలుళ్ల మోత' కథనానికి స్పందించిన అధికారులు సోమవారం క్వారీని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. క్వారీకి 2023 వరకు అనుమతి ఉన్నట్లు తెలిపారు. ప్రత్యక్ష పరిశీలనలో ఎక్కువ మొత్తంలో రవాణా చేస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో మళ్లీ ప్రత్యక్ష పరిశీలన చేస్తామన్నారు. అధిక శబ్దంతో కూడిన పేలుళ్లు చేయడం మానుకోవాలని సూచించారు. క్వారీకి ఎన్ని ఎకరాల్లో అనుమతి ఉందో అనుమతి పత్రాలను పరిశీలించామన్నారు. దీనిపై అధికారులకు నివేదిక అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మళ్లీ పరిసర ప్రాంత రైతులతో మాట్లాడి నివేదిక అందజేయనున్నట్లు తహసీల్దారు తెలిపారు. ఆర్ఐ దమయంతి, వీఆర్వో మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



క్వారీలో సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దారు విజయలక్ష్మి

'పేట'కు మాతా శిశు సంరక్షణ కేంద్రం

అదనంగా మరో 50 పడకలపై కొరవడిన స్పష్టత

సూర్యాపేట(తాళ్లగడ్డ), న్యూస్‌టుడే: సూర్యాపేటకు మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని(ఎంసీహెచ్) మంజూరు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. అందులో భాగంగా సూర్యాపేటకు ఎంసీహెచ్ (మథర్ అండ్ ఛైల్డ్ హెల్త్ సెంటర్) విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా రూ.35కోట్ల వ్యయంతో అచ్చంపేట, మంథని, సూర్యాపేట, ఏటూరునాగారం, కామారెడ్డిల్లో ఒక్కో చోట 50 పడకలతో ఈ కేంద్రాల్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఆయా ప్రాంతాల్లో గర్భిణీ, బాలెంతలు, అప్పుడే జన్మించిన శిశువులకు ప్రత్యేక వైద్యసేవలు అందనున్నాయి. వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వీటి కోసం ప్రత్యేక భవనాలను నిర్మించనున్నారు. ఇటీవల కేసీఆర్ కిట్ ప్రభావంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిన విషయం తెలిసిందే. దీంతో ఇప్పటికే 100 పడకల సూర్యాపేట ప్రాంతీయ వైద్యశాలలో పడకల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ప్రాంతీయ వైద్యశాలను పరిశీలించిన మంత్రి జగదీష్‌రెడ్డి సూర్యాపేట ప్రాంతీయ వైద్యశాలకు అదనంగా మరో మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. సోమవారం నాటి ఉత్తర్వుల్లో 50 పడకల ఎంసీహెచ్ మాత్రమే మంజూరైనట్లు తెలిసింది. మరో యాభై పడకల ఎంసీహెచ్‌పై స్పష్టత రావల్సి ఉంది. ఈ కేంద్ర నిర్మాణం పూర్తయితే చిన్నారులకు ప్రత్యేక ఇంక్యుబిలేటర్లు, ప్రసూతి వైద్యులు అందుబాటులోకి రానున్నారు. దీంతో గర్భిణులకు, అప్పుడే జన్మించిన శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి. ప్రత్యేక ప్రసూతి, చిన్నపిల్లల, మత్తు వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారు. అలాగే ప్రస్తుత ప్రాంతీయ వైద్యశాల వైద్యులపై పని ఒత్తిడి తగ్గి సాధారణ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.



సూర్యాపేట ప్రాంతీయ ఆసుపత్రిలోని శిశువిభాగాన్ని పరిశీలిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి (పాతచిత్రం)

నెలరోజుల్లో కేంద్రాన్ని ప్రారంభిస్తాం

డాక్టర్ సంపత్‌కుమార్, డీసీహెచ్ఎస్, సూర్యాపేట జిల్లా

ఎంసీహెచ్ కేంద్రం ఏర్పాటుకు అనువైన తాత్కాలిక అద్దె భవనం కోసం ప్రయత్నిస్తున్నాం. అనుకూలమైన భవనం లభిస్తే నెల రోజుల్లో సూర్యాపేటలో మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. శాశ్వత భవనం కోసం ప్రాంతీయ వైద్యశాల వెనుక భాగంలో ఉన్న శవాగారాన్ని తొలగించి, అదే ప్రాంతంలో నిర్మించాలని ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. మంత్రి జగదీష్‌రెడ్డి కృషితోనే ఇక్కడ ఎంసీహెచ్ మంజూరైంది. మరో 50 పడకల కోసం మంత్రి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఏడాదిన్నరలో శాశ్వత భవన నిర్మాణం పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి.

హుజూర్‌నగర్

కౌలు చెల్లించాలి

గోపాలపురం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: బూరుగడ్డకు చెందిన ఆదివరాహలక్ష్మీ నృసింహ వేణుగోపాల స్వామి ఆలయ భూములకు కౌలు చెల్లించాలని నూతన పాలక వర్గం రైతులను కోరింది. సోమవారం రైతుల నుంచి కౌలు వసూలు చేసేందుకు ఈవో ఎంపీ లక్ష్మణ్‌రావుతో కలిసి గోపాలపురానికి వెళ్లారు. యరగాని రామస్వామి, పూర్ణ, రాగం లింగయ్య, మాడ్గుల కనకయ్య, నాగరాజు, గువ్వల ఆయోధ్య, నందిగామ రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

గరిడేపల్లి, న్యూస్‌టుడే: కస్తూర్బాగాంధీ పాఠశాలలో పనిచేసే వర్కర్ల వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ కోరారు. సోమవారం గరిడేపల్లిలో వర్కర్లతో కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మూడు నెలల నుంచి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే మంజూరుచేయాలని కోరారు. దీనారాణి, అంజమ్మ, లక్ష్మి, ఇందిర, ఉమాలక్ష్మి, నాగేంద్ర, నాగమణి పాల్గొన్నారు.



నేరేడుచర్ల మండలంలో కొనసాగుతున్న వరినాట్లు



ఇప్పటికే నాట్లు వేసిన పొలాలు ఇలా..

బోర్లు, బావులే శరణ్యం..!

- అడపాదడపా కురుస్తున్న వర్షాలతో వరి సాగు
- 24 గంటల విద్యుత్తు సరఫరా మరో కారణం

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో సాగర్ కాల్వలకు నీరు విడుదల చేసే పరిస్థితి లేకపోయినా.. కాస్త అనుకూలంగా వర్షాలు పడుతుండడంతో రైతులు వరిసాగు భారీగానే చేస్తున్నారు. నియోజకవర్గంలో ఖరీఫ్‌లో సాధారణంగా 27,802 హెక్టార్లలో వరిసాగు చేయాల్సి ఉండగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 19,084 హెక్టార్లలో వరిసాగు జరిగినట్లు వ్యవసాయశాఖ అంచనా వేసింది. అంటే 69 శాతం విస్తీర్ణంలో ఇప్పటికే వరినాట్లు వేసినట్లు. ఇంకా వరినాట్లు జరుగుతూనే ఉన్నందున సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉంది. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా కూడా మరో కారణం.

రైతులకు పెరిగిన అదనపు ఖర్చు

సాగర్ నీటి విషయంలో కొన్నేళ్లుగా అనిశ్చిత పరిస్థితి కొనసాగుతుండడంతో రైతులు అదనపు భారం మోయక తప్పడం లేదు. ఒక్కొక్కరు రూ. 50వేలు నుంచి లక్షపైనే వెచ్చించి బోర్లు తవ్వి పైప్‌లైన్లు వేసుకుంటున్న పరిస్థితి. ఆయకట్టు ప్రాంత వ్యవసాయం కూడా ప్రస్తుతం నాన్ ఆయకట్టు ప్రాంతాన్ని తలపిస్తోంది. ఎక్కడ చూసినా బోర్లు, బావులే కన్పిస్తున్నాయి. గతంలో కరవు పరిస్థితులు ఏర్పడినప్పుడే చాలామంది రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నారు. మరికొంత మంది రైతులు గత రెండు, మూడేళ్లుగా సాగర్ కాల్వలకు సకాలంలో నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెడుతున్నారు.

నియోజకవర్గంలో ఖరీఫ్‌లో వరిసాగు విస్తీర్ణం (హెక్టార్లలో) ఇలా..

మండలం	సాధారణ సాగు విస్తీర్ణం	ప్రస్తుతం సాగుచేసినది
నేరేడుచర్ల	7,672	6,250
పాలకవీడు	638	780
గరిడేపల్లి	7,952	3,824
హుజూర్‌నగర్	6,082	3,512
మఠంపల్లి	3,582	3,250
మేళ్లచెరువు	1,885	1,350
చింతలపాలెం	23	18

బీళ్లుగా ఉన్న 9వేల హెక్టార్ల భూమి

సాగర్ నీరు రాకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అవకాశం లేక, బోర్లు, బావుల కోసం భారీ మొత్తం వెచ్చించలేని రైతులకు సంబంధించిన 9 వేల హెక్టార్ల భూమి ఖాళీగా ఉంది. ఖరీఫ్‌పై ఆ రైతులు ఇక ఆశలు వదులుకున్నట్లే. సెప్టెంబర్‌లో ఏమైనా వర్షాలు పడి సాగర్‌లోకి నీరు వస్తే రబీలో పంటలపైనే ఆశలు పెట్టుకున్నారు. ఖరీఫ్‌కు సాగర్ నీరు వస్తుందని ఆ రైతులు ఆరుతడి పంటలు కూడా వేసుకోలేదు.

ఆశాజనకంగానే ఉంది..

–పద్మావతి, ఏడీఏ , హుజూర్‌నగర్

నియోజకవర్గంలో ఖరీఫ్‌లో వరిసాగు విస్తీర్ణం ఆశాజనకంగానే ఉంది. రైతులు ఇంకా నాట్లు వేస్తూనే ఉన్నందున సాగు విస్తీర్ణం ఇంకా పెరిగే అవకాశం ఉంది. భూగర్భజలాలు, చెరువులపై ఆధారపడే రైతులు వరిసాగు చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున పొలాలు ఏపుగా ఎదిగే అవకాశం కన్పిస్తోంది.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

పాలకవీడు గ్రామీణం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవును విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి కోరారు. సోమవారం పాలకవీడులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో శేఖర్, బాలకృష్ణ, ధర్మరాజు, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న జాక్టో నాయకులు

హుజూర్‌నగర్: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ జాక్టో ఆధ్వర్యంలో తహసీల్దారుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. కోటగిరి శవయ్య, కుప్పాల రామమూర్తి, మహబూబ్‌పాషా, ముక్కా సోమశేఖర్, చింతల శ్రీనివాస్, రవికిషోర్, పిల్లుట్ల రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్ టీకాల పంపిణీ

పాలకవీడు గ్రామీణం, న్యూస్‌టుడే: పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే టీకాలు సకాలంలో వేయించాలని తహసీల్దార్ పద్మావతి సూచించారు. సోమవారం పాలకవీడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు వేశారు. ప్రధానోపాధ్యాయురాలు అనీస్ ఖాతూన్, హైమావతి, ఆర్ఐ నాగేశ్వరరావు, వీఆర్వో యాదయ్య తదతరులు పాల్గొన్నారు.



పాలకవీడులో టీకాల పంపిణీలో పాల్గొన్న తహసీల్దారు పద్మావతి

మఠంపల్లి: ఎమ్మార్ టీకాల లక్ష్యాన్ని నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో నింంజన్ అన్నారు. సోమవారం రామచంద్రాపురంతండా, భోజ్యతండా, ఎన్‌సీఎల్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. వైద్యాధికారి ఫిరోజ్, మధుసూదన్‌రెడ్డి, దయామణి, ప్రభాకర్. శ్రీనివాస, భాస్కర్, నిర్మల పాల్గొన్నారు.



నేరేడుచర్లలో బాణసంచా కాల్చుతున్న తెదేపా కార్యకర్తలు

తెదేపా శ్రేణుల సంబురాలు

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడంతో నేరేడుచర్లలో ఆపార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. ఏపీలో తెదేపా ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తితో ఉన్న ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని ఆపార్టీ మండల అధ్యక్షుడు నాగండ్ల శ్రీధర్ అన్నారు. కొణతం ఆదిరెడ్డి, పాల్వాయి రమేష్, పొనుగోటి జంగయ్య, ఇంజమూరి వెంకటయ్య, పాల్వాయి కృష్ణమూర్తి, కోటేశ్వరరావు, కాటూరి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు గ్రామీణం: నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా అభ్యర్థి గెలుపొందటం హర్షణీయమని ఆపార్టీ మండల అధ్యక్షుడు పసుపులేటి సైదులు అన్నారు. మండల కేంద్రంలో సంబురాలు జరుపుకొన్నారు. రాంరెడ్డి, లింగయ్య, కసిరెడ్డి శశిధర్‌రెడ్డి, సత్తార్, రవి తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: నంద్యాల ఉపఎన్నికల్లో తెదేపా విజయం సాధించడంతో గరిడేపల్లిలో ఆపార్టీ శ్రేణులు సోమవారం సంబురాలు జరుపుకొన్నారు. ఉప ఎన్నిక ఫలితం రాగానే నాయకులు బాణసంచా కాల్చుతూ మిఠాయిలు పంచుకున్నారు. పార్టీ జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి కడప దేవదానం, కార్యదర్శి చాగంటి వీరయ్య, పాతకోటి లింగారెడ్డి, సైదులు, శ్రీనివాసరెడ్డి, జీవరత్నం, గుర్వయ్య, నాగయ్య, మాచర్ల రవి, శ్రీనివాసరావు, మలయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: అసంఘటిత కార్మికులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి శీలం శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మద్దం నాగేందర్, చంద్రు, ఉస్మాన్, సైదులు, శ్రీను, పిచ్చమ్మ, అక్బర్, అబ్దుల్లా, నాగు, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలను రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజ్జి ప్రభాకర్ సోమవారం అందజేశారు. అల్లం ప్రభాకర్‌రెడ్డి, శాఖా గ్రంథాలయం అధ్యక్షుడు కుంట సైదులు, గ్రంథాలయ అధికారి మండవ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండల టీయూడబ్ల్యూజేహెచ్ 143 నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గోరంట్ల శ్రీనివాస్, అధ్యక్షుడిగా బత్తిని శోభన్‌బాబు, ఉపాధ్యక్షులుగా వల్లపుదాసు జోష్, అనుముల సైదులు, కానుగు సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ లక్ష్మణ్, కోశాధికారిగా ఒగ్గు విశాఖ ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

నేరేడుచర్ల: కేసీఆర్ సేవాదళ్ నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా ఇ.సైదులును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డీ అమీర్ ఉత్తర్వులు జారీ చేశారు.

బూరుగడ్డ(హుజూర్‌నగర్ గ్రామీణం): సినీ నటుడు సుమన్ పుట్టిన రోజు సందర్భంగా గ్రామానికి చెందిన జైగౌడ ఉద్యమం విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యరగాని కిరణ్ గౌడ్ సోమవారం హైదరాబాద్‌లో సుమన్‌ను కలిసి శుభాకంక్షలు తెలిపారు. రామస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం(హుజూర్‌నగర్ గ్రామీణం): బషీర్‌బాగ్ కాల్పుల్లో మృతి చెందిన రైతులకు సీపీఎం నాయకులు సోమవారం గోపాలపురంలో నివాళి అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు ములకలపల్లి సీతయ్య, సర్పంచి చీకూరి రాజు, చందాల భిక్షం, తిరపతయ్య, సత్తిబాబు, బాలసైదా, వెంకటేశ్వర్లు, సైదులు, మౌలాలి పాల్గొన్నారు.

నేరేడుచర్ల: నేరేడుచర్ల పీఏసీఎస్ సభ్యుడు మల్గిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని సంఘం ఛైర్మన్ పోరెడ్డి బుచ్చిరెడ్డి సోమవారం అందజేశారు. సీఈవో టి.రామచంద్రారెడ్డి, పాలకవర్గ సభ్యులు కె.సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: రైతుల భూములను రెవెన్యూ సిబ్బంది పరిశీలిస్తున్నారు. నేరేడుచర్లలో సోమవారం వీఆర్వో రమణారావు ఆధ్వర్యంలో పాసుపుస్తకాలు పరిశీలించి రికార్డులలో ఉన్న 1-బీ వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు.

సినిమాలు

హుజూర్‌నగర్: **శ్రీనివాస:** లై, **సాయిబాబా:** అర్జున్‌రెడ్డి, **నేరేడుచర్ల: వెంకట్రామ:** లై

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు) కిలో ఒక్కంటికి రూ.లలో

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: టమాటా: 40, దోసకాయ: 30, దొండకాయ: 30, బెండకాయ: 30, కాకరకాయ: 40, గోకరకాయ: 40, బీరకాయ: 40, వంకాయ: 30, ఆలుగడ్డ: 30, చామగడ్డ: 40, క్యాబేజి: 30, కీరా: 40, క్యారెట్: 60, బీట్‌రూట్: 40, క్యాప్సికం: 60, పచ్చిమిర్చి: 60

నేరేడుచర్ల: ఆలుగడ్డ 20, పచ్చిమిర్చి 40, వంకాయ 40, బెండకాయ 30, దోసకాయ 20, టమాటా 20, చామగడ్డ 40, గోకరకాయ 30, పొట్లకాయ 30, బీరకాయ 40, కాకరకాయ 40, క్యాబేజీ 30, దొండకాయ 30, కీరా 30, చిక్కుళ్లు 40, బీట్‌రూట్ 40, మునగ 60, క్యాప్సికం 60, క్యారెట్ 60.

గ్యాస్ సమాచారం

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ వెంకటేశ్వర ఇండేన్ ఏజెన్సీ పరిధిలో మంగళవారం గరిడేపల్లి, పెంచికల్‌దిన్నె, మేళ్లచెరువు, వేపలమాధారం, తమ్మారం, పెదవీడు, హుజూర్‌నగర్ నగర పంచాయతీలో గ్యాస్ సరఫరా జరుగును.

హుజూర్‌నగర్

దివ్యాంగులకు రూ.3వేలు పింఛనివ్వాలి

చింతలపాలెం (మేళ్లచెరువు), న్యూస్‌టుడే: దివ్యాంగులకు ప్రభుత్వం రూ.3 వేలు పింఛనివ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు చిలక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. వీహెచ్‌పీఎస్ వార్షికోత్సవాన్ని సోమవారం చింతలపాలెంలో నిర్వహించారు. అనంతరం సమితి జెండాను ఎగరవేశారు. సర్పంచి గోనె లక్ష్మి, ఉప సర్పంచి సీతారెడ్డి, వెంకటరెడ్డి, రవి, సైదులు, కనకయ్య, నాగరాజు, శ్రీను, కొండలు, ప్రసాద్, జ్యోతి పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన

పొనుగోడు(గరిడేపల్లి), న్యూస్‌టుడే: రసాయనిక ఎరువుల వినియోగంతో భూసారం దెబ్బతింటుందని కేవీకే శాస్త్రవేత్త బి.లవకుమార్ అన్నారు. సోమవారం పొనుగోడులో లయోలా కళాశాల బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థినులు గ్రామీణ అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు సేంద్రియ పదార్థాలపై అవగాహన కల్పించారు. జీవామృతం తయారీకి గోమాత ఒక్కటి ఉంటే చాలని తద్వారా ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.

ఆటో బోల్తా

విద్యార్థులకు స్వల్ప గాయాలు

తమ్మారం (మేళ్లచెరువు), న్యూస్‌టుడే: చింతలపాలెం మండలం తమ్మారం ఆవాసం శోభనాద్రిగూడెం సమీపంలో సోమవారం ఒక ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులు కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఆటోలో విద్యార్థులు చింతలపాలెంలోని ప్రైవేటు పాఠశాలకు వస్తున్నారు. మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇచ్చేందుకు ఆటోను రోడ్డు పక్కకు తీసుకెళ్లే క్రమంలో రోడ్డు వెంట వాలి పడిపోయింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

సీఎం సహాయనిధి అందజేత

ఎల్లాపురం(పాలకవీడు గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామానికి చెందిన అవిరబోయిన వెంకటేశ్వర్లు ఇటీవల


ఎల్లాపురంలో చెక్కు అందజేస్తున్న శంకరమ్మ

అనారోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.60వేలు చెక్కును నియోజకవర్గ తెరాస ఇన్‌ఛార్జి కాసోజు శంకరమ్మ సోమవారం బాధితుడికి పంపిణీ చేశారు. గ్రామ తెరాస అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తాటికొండ వెంకటరెడ్డి, శేఖర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను నిర్మించుకోవాలి

సజ్జాపురం(పాలకవీడు గ్రామీణం), న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ స్ఫూర్తిని కొనసాగించటానికి ప్రతి ఇంట్లో తప్పకుండా మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపీడీవో నాగపద్మజ అన్నారు. సోమవారం సజ్జాపురం, ఎల్లాపురంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. మురుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ.12వేలు ఆర్థిక సహాయం అందజేస్తుందని చెప్పారు. సర్పంచులు గుర్రం ధనమూర్తి, మంగమ్మ, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, నాగపద్మజ, ఏపీవో శేఖర్, జేఈ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు శైలజ, లక్ష్మయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

నేరేడుచర్ల, న్యూస్‌టుడే:

ముకుందాపురం: విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో విద్యుత్తు అంతరాయాలు ఇటీవల బాగా పెరిగాయని స్థానికులు చెబుతున్నారు.

చిల్లేపల్లి: గ్రామంలో ఎల్‌ఈడీ బల్బులు అమరుస్తున్నామని సర్పంచి జడ లక్ష్మి తెలిపారు.

ఫత్తేపురం: మురుగుకాల్వలు శుభ్రం చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దాసారం: గ్రామంలో పిల్లలకు తట్టు, రూబెల్లా టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు


హుజూర్‌నగర్‌లో స్వామివారి నిమజ్జన ఊరేగింపులో యువకుల నృత్యాలు


హుజూర్‌నగర్‌లో రూ.1 లక్షకు లడ్డూను కైవసం చేసుకున్న మేరెడ్డి దామోదర్‌రెడ్డి దంపతులు


హుజూర్‌నగర్‌లో స్వామివారి ఊరేగింపులో డప్పు కళాకారుడి విన్యాసం

గరిడేపల్లి, న్యూస్‌టుడే: మండలంలో గణనాథునికి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం రాయినిగూడెం, కీతవారిగూడెం, గరిడేపల్లిలో వినాయకునికి ప్రత్యేకంగా పూజలు జరిపించారు. కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండు రామాంజి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: విఘ్నేశ్వరుడి నిమజ్జన ఊరేగింపులు సోమవారం పట్టణంలో జరిగాయి. 2వ వార్డులో ఫ్రెడ్స్‌యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపంలో స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం 27 కిలోల భారీ లడ్డుకు వేలం పాట నిర్వహించారు. ఎండీఆర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి రూ.1,03,116కు పాడి లడ్డును కైవసం చేసుకున్నారు. దొంతిరెడ్డి సంజీవరెడ్డి, మేరెడ్డి యల్లారెడ్డి, కోటా సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేస్తే విజయం వరిస్తుంది

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: లక్ష్యం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే విజయం వరిస్తుందని పోటీ పరీక్షల శిక్షకురాలు, సివిల్స్ విజేత మల్లవరపు బాలలత అన్నారు. సోమవారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై వాసవీ కళ్యాణ మంటపంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. పుట్టకతో ఎవరూ జ్ఞానులు కారని.. వారి ప్రయత్నమే అందలం ఎక్కిస్తుందని వ్యాఖ్యానించారు. కుక్కడపు కోటేశ్వరరావు, ఓరుగంటి నాగేశ్వరరావు, జూలకంటి సత్యనారాయణ, యరగాని గురవయ్య, అల్లం ప్రభాకర్‌రెడ్డి, కోతి సంపత్‌రెడ్డి, నంద్యాల ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న మల్లవరపు బాలలత

కొనసాగుతున్న నిరసన దీక్షలు

మఠంపల్లి, న్యూస్‌టుడే: తమ భూములను ఆక్రమించేందుకు యత్నిస్తున్న సిమెంట్ కర్మాగారం యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మఠంపల్లిలో బాధిత రైతులు చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం ఆరో రోజుకు చేరాయి. సీపీఐ సీనియర్ నాయకుడు దాశరథి రామకృష్ణ రైతుల నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించారు. మాజీ సర్పంచి గోపు రాయపురెడ్డి, పి.శ్రీనివాస్, వై.గోపయ్య, శాంత, వెంకటయ్య, విజయ, తిరుపతమ్మ, రామకోటమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: హుజూర్‌గనర్ కోర్టులో సెప్టెంబర్ 9న జరిగే మెగా లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి జయంతి కోరారు. సోమవారం కోర్టులో జరిగిన న్యాయవాదుల సమావేశంలో మాట్లాడారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా అధిక కేసులలో కక్షిదారులు రాజీపడే విధంగా సహకరించాలన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మంజుల మాట్లాడుతూ జులై 8న జరిగిన లోక్‌అదాలత్‌లో ఉమ్మడి జిల్లాలోనే హుజూర్‌నగర్ కోర్టులో అత్యధిక కేసులు రాజీ అయ్యాయని చెప్పారు. న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చల్లా కృష్ణయ్య, రవికుమార్, జక్కుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి


హుజూర్‌నగర్‌లో నియామక పత్రాలు అందజేస్తున్న ఉపేందర్

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: దళితుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలను వినియోగించుకోవాలని దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసు ఉపేందర్ అన్నారు. సోమవారం స్థానిక టౌన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సంఘం నియోజకవర్గ కార్యదర్శిగా యల్లబోయిన లింగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడిగా గుంజె సైదులు, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా ఓగ్గు సైదులు, చింతలపాలెం మహిళ విభాగం అధ్యక్షురాలుగా పోతుల కళమ్మను నియమించారు. నియోజకవర్గ అధ్యక్షుడు రామకృష్ణ, యోహన్ తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ అధ్యక్ష పదవి పంచాయితీకి తెర

మంత్రి జగదీష్‌రెడ్డి చొరవతో ఎన్నికల ఒప్పందం అమలు


హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: అయిదు నెలలుగా ఉత్కంఠతో జరిగిన పలు పరిణామాల అనంతరం మంత్రి జగదీష్‌రెడ్డి చొరవతో హుజూర్‌నగర్ నగరపంచాయతీ అధ్యక్షుడు జక్కుల వెంకయ్య సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని కార్యాలయంలో కమిషనర్ గోపయ్యకు అందజేశారు. తన వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు ప్రస్తావించారు.

ఇలా జరిగింది..

ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌లో ఉండగా జక్కుల వెంకయ్య, దొంతగాని శ్రీనివాస్ నగర పంచాయతీ అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. అప్పుడు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మధ్యేమార్గంగా ఇద్దరు చెరీ రెండున్నర ఏళ్ల పదవిలో కొనసాగాలని సూచించారు. దానికి ఆ ఇద్దరు అంగీకరించి పత్రాలు రాసుకుని ఎన్నికలలో పనిచేసి గెలుపొందారు. తరువాత మారిన పరిణామాలతో ఇద్దరూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి తెరాసలో చేరారు. రెండున్నరేళ్ల అనంతరం వెంకయ్య రాజీనామాకు విముఖత వ్యక్తం చేశారు. పంచాయతీ నకిరేకరల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా మంత్రి దగ్గరకు పంచాయితీ చేరుకుంది. మంత్రి జగదీష్‌రెడ్డి చొరవతో వెంకయ్య సోమవారం రాజీనామా చేశారు. తిరిగి ఉపాధ్యక్ష పదవిని వెంకయ్య చెప్పిన వారికి ఇచ్చేలా అంగీకరించినట్లు సమాచారం. ఇక ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉపాధ్యక్షుడిగా ఉన్న దొంతగాని శ్రీనివాస్ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించాల్సి ఉంటుంది.

ఎన్నిక ఇలా...

వెంకయ్య రాజీనామా చేసినందున వెంటనే మూడు పనిదినాలలో కౌన్సిల్ సమావేశం నిర్వహించాల్సి ఉంటుంది. ఆ సమావేశంలో జక్కుల వెంకయ్య రాజీనామాను ఆమోదిస్తూ తీర్మానం చేయాలి. దీంతోపాటు తిరిగి ఎన్నిక నిర్వహించేందుకు తీర్మానం చేసి ఎన్నికల కమిషన్‌కు పంపాల్సి ఉంటుంది. కౌన్సిల్ తీర్మానం మేరకు ఎన్నికల కమిషన్ ఎన్నిక షెడ్యూలును ప్రకటిస్తుంది. దాని ప్రకారం ఎన్నిక జరగుతుంది.


నగర పంచాయతీ అధ్యక్ష పదవి రాజీనామా పత్రాన్ని కమిషనర్ గోపయ్యకు అందజేస్తున్న జక్కుల వెంకయ్య, పక్కన ఉపాధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్

తెలుగు భాష కమ్మనైనది

నేడు తెలుగు భాషా దినోత్సవం

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: తేనెలాగా కమ్మనైంది తెలుగు భాష. స్పష్టంగా, సరళంగా, విన్నకొద్దీ వినలాపించేలా ఉంటుంది. అందుకే నాడు శ్రీకృష్ణ దేవరాయలాంటి మహారాజుతో 'దేశభాషలందు తెలుగులెస్స' అనిపించుకుంది. ప్రపంచంలోనే అతి మధురమైన భాషగా ప్రసిద్ధి చెందింది. జిల్లాలో తెలుగుభాష అభివృద్ధికి, వ్యాప్తికి ఎంతోమంది పాటుపడుతున్నారు. కవులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, భాషపై మమకారాన్ని పెంచే పనిలో కొందరు ఉన్నారు.

శ్రామిక వర్గాలే తెలుగు భాషా సంరక్షకులు

–కోయి కోటేశ్వరరావు, కవి, కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధ్యక్షుడు



భాష మనిషికి ప్రాణవాయువు లాంటిది. భాష అస్తిత్వం బలంగా స్థిరపడితేనే జీవితం బహుముఖీనంగా విస్తరిస్తుంది. మాతృభాష భూమి వంటిది. మిగతా శాస్త్రాలు విత్తనాల వంటివి. కాబట్టి భూమిని రక్షించుకుంటేనే సర్వ శాస్త్రాలు మొలకెత్తి చిగురించి మహావృక్షాలుగా ఎదిగి ఫల సంపదను అందిస్తాయి. ఒక జీవనది అనేక పంట కాల్వల ద్వారా పరివాహక ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసినట్లుగా విద్య, చరిత్ర, సాహిత్యం, సంస్కృతుల ద్వారా భాష జాతిని సంపద్వంతం చేస్తుంది. అందుకే గిడుగు రామమూర్తిపంతులు, సురవరం ప్రతాపరెడ్డి లాంటి మహనీయులు భాషా పునరుజ్జీవన ఉద్యమాలను నిబద్ధతో నిర్వహించి అపురూపమైన భాషా సాహిత్యాల ఆనవాళ్లను కాపాడారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తెలుగు భాషాభివృద్ధి వైపు పాలక వర్గాలు దృష్టి పెట్టాలి. మలిదశ తెలంగాణ ఉద్యమం తెలుగు భాషా సాహిత్యాల మూలాలను పునర్నిర్వచించింది. తెలంగాణ నేలపైనే తెలుగు భాషా అడుగుజాడలు ఉన్నాయని పరిశోధకులు విలువైన ప్రతిపాదనలు చేశారు. ఉత్పత్తి శక్తులైన శ్రామిక వర్గాల వ్యవహారంలోనే అచ్చ తెలుగు భాష బతికి ఉంది. ఈదిశగా ఎప్పటికప్పుడు పదకోశాలు, నిఘంటువులను తయారు చేసుకోవాలని. పాలనా భాషగా బోధనామాధ్యమంగా తెలుగును రెండు రాష్ట్రాల్లో ప్రణాళికబద్ధంగా అమలు చేయాలి.

కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషపై ప్రత్యేక కృషి

–భీమార్జున్‌రెడ్డి, అధ్యాపకుడు



కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు తెలుగు భాషపై మమకారంతో విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి వక్తృత్వం, వ్యాసరచన, విద్యార్థి కవి సమ్మేళనం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. దీంతో భాషపై మక్కువ ఏర్పడుతుందని, భాషలోని గొప్పతనాన్ని, తియ్యధనాన్ని విద్యార్థులు ఆస్వాదించే అవకాశం ఉండి భావిజీవితంలో భాషా కృషికి దోహదమవుతుంది.

పరభాషా వ్యామోహం తగదు

–దేవులపల్లి వెంకటేశ్వరరావు, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, తెలుగు ఉపాధ్యాయులు



బాల్యం నుంచే ఇతర భాషలో బోధనకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. మాతృభాష అయినా తెలుగులో విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తే తక్కువ సమయంలో ఎక్కువ విజ్ఞానాన్ని పొందవచ్చు. 'జననీ జన్మభూమిశ్చ- స్వర్గాదపి గరీయసీ' అంటారు. మరి మాతృభాష కూడా జననీ జన్మభూమితో సమానం కాదా? పరభాషా ద్వారా నేర్పే విద్యా పునాదిలేని సౌధం లాంటిదని విశ్వకవి రవీంద్రనాథ్‌ఠాగూర్ అన్నారు. ప్రతి వాళ్లు ఇంట్లోగాని బయటగాని తెలుగులో మాట్లాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేసుకోవాలి. కార్యాలయాలు, పాఠశాలలు, న్యాయస్థానాలు, తమ తమ రోజువారి వ్యవహారాలను తెలుగు భాషలోనే నిర్వహించాలనేది నా భావన. కేసీఆర్ ముఖ్యమంత్రి అయినా తర్వాత సాహిత్య, సంగీత, నాటక, లలిత కళ అకాడమీలను ఏర్పరచే దిశలో ఉండటం ఎంతో ముదావాహం.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రక్తదానంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి: డీఎస్పీ

హీరో సుమన్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట(తాళ్లగడ్డ), న్యూస్‌టుడే: రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు యువకులు ముందుకు రావాలని సూర్యాపేట డీఎస్పీ సునీతామోహన్ అన్నారు. సినీ నటుడు సుమన్ జన్మదినం సందర్భంగా సోమవారం సుమన్ షోటాఖాన్ ఇంటర్నేషనల్ కరాటే అకాడమీ, సుమన్ జిమ్ అండ్ ఫిట్‌నెస్ సెంటర్ మాస్టర్ జల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ నాయకులు తండు శ్రీనివాస్‌యాదవ్, బైరు వెంకన్నగౌడ్, కరాటే మాస్టర్లు జె.వి.రమణ, ఆర్.సంతోష్, పడిదల రవికుమార్, ప్రసాద్, రాజ్వాన్, పవన్, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న డీఎస్పీ సునీతామోహన్, తదితరులు

రోగులకు పండ్లు పంపిణీ: సుమన్ జన్మదినం సందర్భంగా సూర్యాపేట ప్రాంతీయ వైద్యశాలలో రోగులకు సుమన్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. శనగాని రాంబాబుగౌడ్, పల్స వెంకన్న, గుండా వెంకన్న, భూపతి నారాయణ, పిడమర్తి మహేష్, కల్యాణ్, మహేష్, శశి, చోటు, శివరాం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రైసైకిల్ అందజేత

కుడకుడరోడ్డు, న్యూస్‌టుడే: జనహిత కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో దివ్యాంగులు తమకు కావల్సిన పరికరాలను అందజేయాలని సోమవారం ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో జిల్లా సంక్షేమాధికారి వెంటనే స్పందించి జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో వారికి కావల్సిన ట్రై సైకిల్, వినికిడి యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రాజెక్టు అధికారి నాగుల్‌మీరా, లబ్ధిదారులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు ట్రైసైకిల్, అందజేస్తున్న జిల్లా సంక్షేమాధికారి మున్నయ్య

అది 'షా' పనే!

(మొదటి పేజీ తరువాయి) హైదరాబాద్‌లోని సీసీఎస్, ఎస్‌వోటీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బొర్రోల్లగూడెం వద్దే సరకు మాయం

జాతీయ రహదారి పక్కనే ఉన్న దండుమల్కాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని బొర్రోళ్లగూడెం బస్‌బే వద్దనే దుండగలు సిగరెట్ల అట్టపెట్టెలను మాయం చేసినట్టు పోలీసులు గుర్తించారు. కంటైనరులోని 645 సిగరెట్ల కార్టన్లు(అట్టపెట్టలు) కేవలం 50 నిమిషాల్లోనే మరో వాహనంలోకి మార్చినట్లు దోపిడీకి గురైన కంటైనరుకు ఉన్న జీపీఎస్ సౌకర్యం ద్వారా పోలీసులు నిర్ధరించారు. ఎవరైనా అడిగినా కంటైనర్ మరమ్మతుకు గురికావడంతో మరో లారీలోకి మారుస్తున్నామని చెప్పవచ్చనే ధైర్యంతోనే జాతీయ రహదారి పక్కనే పనిని ముగించారు. ఇన్ని అట్టపెట్టలను తక్కువ సమయంలోనే మరో వాహనంలోకి మార్చారంటే దుండగలు సుమారు 25 నుంచి 30 మంది వరకు ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎక్కువ మంది రావడం, సిగరెట్లను మార్చేందుకు వెంట మరో లారీని తెచ్చుకోవడం చూస్తే దుండగులు పక్కా ప్రణాళికతో దోపిడీ చేసినట్టు చెబుతున్నారు.

సిగ్నల్స్ ఆధారంగా దర్యాప్తు..

కంటైనరు బయలుదేరే సమయం నుంచి దోపిడీ పూర్తయ్యే వరకు ఆ ప్రదేశంలో పనిచేసిన చరవాణి నంబర్లను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఎక్కువగా ఏ నంబర్లు పని చేశాయి?, వాటి నుంచి ఏఏ నంబర్లకు కాల్స్ వెళ్లాయి? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మొత్తానికి కాస్త ఆలస్యమైనా కేసును తప్పకుండా ఛేదిస్తామనే ధీమాలో పోలీసులు ఉన్నారు. రాచకొండ సంయుక్త సీపీ తరుణ్ జోషి ఆధ్వర్యంలో ఎస్‌వోటీ, సీసీఎస్, లాఅండ్‌ఆర్డర్ పోలీసులు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నారు.

పాత కేసులను తిరగేస్తున్నారు..

గతంలో ఇలా సిగరెట్ల వాహనాలను దోపిడీ చేసిన ముఠాల గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. 2015లో ఇదే తరహాలో దోపిడీ చేసిన అలీషా గ్యాంగ్‌ను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. అప్పట్లో మహారాష్ట్రలోని పుణే సమీపంలోని ఇంద్రాపూర్ వద్ద సుమారు రూ.3.28కోట్ల విలువైన సిగరెట్ల లారీని ఈ గ్యాంగ్ ఇలాగే హైజాక్ చేసి దోపిడీ చేసింది. షోలాపూర్ రంజన్‌గావ్‌లోని ఐటీసీ ఫ్యాక్టరీ నుంచి బయలుదేరిన లారీని ఇంద్రాపూర్ వద్ద అడ్డగించిన ముఠా.. హుమ్నాబాద్‌కు తరలించి సిగరెట్లను ఓ వ్యక్తి ఇంట్లో దాచింది. ఆ కేసు దర్యాప్తులో ఉండగానే లారీని పటాన్‌చెరు వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఇప్పుడు కూడా షా ముఠా కార్యకలాపాలపై రాచకొండ పోలీసులు ఆరా తీస్తున్నారు. గత ఏడాది విశాఖపట్నంలో రూ.6 కోట్ల విలువైన సిగరెట్ల లారీ, విజయవాడ ఇబ్రహీంపట్నం సమీపంలో రూ.2కోట్ల విలువైన సిగరెట్ల దోపిడీ యత్నం కేసులనూ పరిశీలిస్తున్నారు.

పటిష్ఠ పహారా

(మొదటి పేజీ తరువాయి) చెరువు, సూర్యాపేట సద్దుల చెరువు వద్ద నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. ఆయా ప్రాంతాల్లో బారికేడ్లు, వెలుతురు కోసం లైటింగ్ ఏర్పాట్లు, క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నాం. ఈసారి సాగర్ ఎడమ కాల్వలో నీరు లేకపోవడంతో కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాల నుంచి కృష్ణా నదికే విగ్రహాలు వస్తాయని అంచనా వేస్తున్నాం. దీని కోసం కృష్ణానది వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని రెవెన్యూ యంత్రాంగాన్ని కోరతాం. నదిలో ప్రమాదాల నివారణకు బల్లకట్టపై పోలీసులు పహారా కాస్తుంటారు. రద్దీని నియంత్రించేందుకు ఆయా ప్రాంతాల్లో మొబైల్ పెట్రోలింగ్ బృందాలు నిరంతరం సంచరిస్తుంటాయి. ఆయా ప్రాంతాల్లో పోలీసు కంట్రోల్ రూంలను ఏర్పాటు చేస్తున్నాం.

షీ బృందాలు కూడా..

వినాయక నిమజ్జన శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలకు ఉత్సవ కమిటీలు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ముందస్తు అనుమతులు తీసుకోవాలి. జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాల్లో నిమజ్జనాన్ని వీడియో తీయిస్తాం. జిల్లావ్యాప్తంగా 500 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయి. వీటికి జాతీయ రహదారులపై ఉన్నవి అదనం. జిల్లాలో జరిగే నిమజ్జన కార్యక్రమంలో 1500 మంది పోలీసులు పాల్గొంటున్నారు. ఏఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు, ఏడుగురు, సీఐలు, 38 మంది ఎస్సైలు, 900 మంది ఏఎస్సై, హెచ్‌సీ, పీసీలు, 270 మంది హోంగార్డులు విధుల్లో ఉంటారు. వీరికి అదనంగా జిల్లాకు 298 శిక్షణ కానిస్టేబుళ్లు, ఆరుగురు అధికారులు వచ్చారు. వీరందరిని ఇప్పటికే మండపాల వద్ద భద్రతకు కేటాయించాం. సమస్యాత్మక ప్రాంతాలైన అయిదు ప్రాంతాల్లో పికెటింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. మండలానికి రెండు చొప్పున, సూర్యాపేట పట్టణంలో 10 పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. నిమజ్జన యాత్రలో ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా, దురుసుగా ప్రవరిస్తే వారిపై చర్యలు తీసుకునేందుకు 'షీ' బృందాలు మఫ్టీలో తిరుగుతుంటాయి.

అక్రమ రవాణ అరికట్టేందుకు తనిఖీలు

శని, ఆదివారాల్లో జిల్లావ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాలను ఆబ్కారీ అధికారుల సాయంతో మూసేస్తున్నాం. గుడుంబా తయారీ, నాటుసారాను నియంత్రించేందుకు గతంలో తయారీదారులుగా గుర్తించిన వారిపై ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నాం. అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో మద్యం దుకాణాల నియంత్రణకు ఆబ్కారీ అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటాం. బక్రీద్ సందర్భంగా గోవుల అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారంతో జిల్లావ్యాప్తంగా పలుచోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నాం. ఇప్పటికే 8 కేసులు నమోదు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నాం. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. లౌడ్ స్పీకర్లను వినియోగించరాదు. ఈ మేరకు అన్ని వర్గాలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశాం. ఇందుకు అందరూ సానుకూలంగా స్పందించారు. జిల్లాలో ఎక్కడ సమస్యాత్మక ప్రాంతాలు లేవు. వినాయక శోభాయాత్రలో భాగంగా సూర్యాపేట పట్టణానికి చెందిన పలువురు ముస్లింలు, క్రైస్తవులు మంచినీరు, మజ్జిగ అందించనున్నారు. ఇది శుభ పరిణామం."

ఆదాయం నేలచూపులు

(మొదటి పేజీ తరువాయి) తోడయ్యాయి. భవిష్యత్తులో ఆదాయం పెరుగుతుందని ఆశిస్తున్నాం. **– వాసుదేవరావు, జిల్లా రిజిస్ట్రార్, ఉమ్మడి నల్గొండ జిల్లా**

గణాంకాలు (ఆదాయం. రూ. లక్షల్లో)

సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం	గత ఏడాది ఆదాయం (ఏప్రిల్ నుంచి జులై వరకు)	ఈ ఏడాది ఆదాయం (ఏప్రిల్ నుంచి జులై వరకు)
1. భువనగిరి	817.02	631.35
2. బీబీనగర్	519.19	450.65
3. చండూర్	144.87	119.53
4. చౌటుప్పల్	471.85	309.21
5. దేవరకొండ	521.8	545.43
6. హుజూర్‌నగర్	291.12	284.1
7. కోదాడ	570.51	527.46
8. మిర్యాలగూడ	425.09	368.83
9. మోత్కూరు	179.81	90.83
10. నకిరేకల్	250.76	225.14
11. నల్గొండ	836.96	745.9
12. నిడమనూరు	95.56	201.9
13. రామన్నపేట	166.97	272.28
14. సూర్యాపేట	653.69	852.81
15. యాదగిరిగుట్ట	1039.83	795.9
మొత్తం	6985.03	6421.32



640.2 అడుగులకు చేరిన మూసీప్రాజెక్టు నీటిమట్టం

నిండుకుండలా మూసీ జలాశయం

కేతేపల్లి, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తుండటంతో జిల్లాలోని మూసీ ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుతుతోంది. సోమవారం సాయంత్రానికి మూసీ జలాశయం నీటిమట్టం 640.2 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు. ఎగువ ప్రాంతం నుంచి 2600 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 4.4 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.2 టీఎంసీల నీరు చేరిందని ప్రాజెక్టు ఇంజినీరు ఎన్.రమేష్ తెలిపారు. నీటిమట్టం రోజురోజుకు పెరుగుతుండటంతో సోమవారం ప్రాజెక్టు డీఈఈ నవికాంత్ జలాశయాన్ని పరిశీలించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని మదరసాల నాజీమ్‌లు 2017-18 సంవత్సరానికి జిల్లా విద్యాశాఖాధికారి, ఎక్స్‌అఫీషియో ప్రాజెక్టు అధికారి, సర్వశిక్షా అభియాన్ నల్గొండ కార్యాలయం నుంచి సహకారం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ఏలే చంద్రమోహన్ తెలిపారు. మదరసాలను మొదట ప్రత్యేక శిక్షణ కేంద్రాలుగా పరిగణిస్తామని చెప్పారు. తరువాత పిల్లల వివరాలను సమీపంలో ఉన్న పాఠశాలలో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రత్యేక శిక్షణ కేంద్రాలు(మదరసాలు)ను సమీప పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తారని వివరించారు. ఆసక్తి ఉన్న మదరసాల నిర్వాహకులు సెప్టెంబర్ 7 లోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం

సుంకెనపల్లి(చిట్యాల),న్యూస్‌టుడే: పంట నీటమునిగిందని మనస్తాపంతో మృతిచెందిన ఆవుల నర్సింహ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే నర్సింహ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళి అర్పించారు. మృతుని కుటుంబానికి రూ.10వేల సాయం అందించారు. అనంతరం గ్రామశివారులో తెగిన పిల్లాయిపల్లి కాల్వను ఆయన పరిశీలించి మాట్లాడారు. వరదనీటిలో మునిగి నర్సింహతో పాటు ఇతర రైతుల పంటచేలకు జరిగిన నష్టంపై తహసీల్దారు విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక అందిస్తారన్నారు. ఆయనతో పాటు సర్పంచి ఆవుల అయిలయ్య, జడ్పీటీసీ సభ్యుడు శేపూరి రవీందర్, సింగిల్విండో డైరెక్టర్ ఆవుల సైదులు తదితరులు ఉన్నారు.

రైతు కుటుంబానికి రూ.10లక్షలు పరిహారం చెల్లించాలి

రైతు ఆవుల నర్సింహ కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షలు పరిహారంగా చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. తమపార్టీ మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, వ్యకాసం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి అయితరాజు నర్సింహ తదితరులతో కలిసి నర్సింహ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. మృతుని కుటుంబానికి రూ.15లక్షలు పరిహారంగా చెల్లించాలని భాజపా కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అధికారుల నిర్లక్ష్యమే రైతు ప్రాణం తీసింది

సుంకెనపల్లి(చిట్యాల): అధికారుల నిర్లక్ష్యమే సుంకెనపల్లిలో ఒక రైతు ప్రాణం తీసిందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రైతు నర్సింహ మృతదేహానికి సోమవారం లింగయ్య నివాళి అర్పించారు. అనంతరం తెగిన కాల్వకట్టను పరిశీలించి మాట్లాడారు. కాల్వకట్ట తెగిపోవడానికి బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన రైతు కుటుంబానికి రూ.20లక్షల పరిహారం చెల్లించాలన్నారు.

మృతికి కారణమైన గుత్తేదారు ఒప్పందాన్ని రద్దు చేయాలి

సుంకెనపల్లి(చిట్యాల): రైతు మరణానికి కారణమైన పిల్లాయిపల్లి కాల్వ గుత్తేదారుతో ప్రభుత్వం చేసుకున్న కాల్వనిర్మాణం పనుల ఒప్పందాన్ని రద్దు చేయాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కంచర్ల భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గ్రామంలో నర్సింహ మృతదేహానికి భూపాల్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నం లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి చేపూరి సత్తిరెడ్డి, మండల కార్యదర్శి తోకల నరేందర్‌రెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, నర్సింహ, శ్రీనివాస్, సర్పంచులు అయిలయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కాల్వ పనుల్లో నాణ్యత డొల్ల

సుంకెనపల్లి(చిట్యాల),న్యూస్‌టుడే: పిల్లాయిపల్లి కాల్వ ఆధునికీకరణ పనుల్లో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తోందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కంచర్ల భూపాల్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బండ శ్రీశైలం అన్నారు. సుంకెనపల్లి శివారులో ఎగువభాగం నుంచి వచ్చిన వరదనీటితో కాల్వకట్ట తెగి పంటచేలు నష్టపోగా ఆవేదనకు గురై మృతిచెందిన ఆవుల నర్సింహా మృతదేహాన్ని సోమవారం వారు సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం కాల్వ పనులను తమ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.



నర్సింహ మృతదేహంపై పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కాల్వ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి నాణ్యతపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు మామిడి సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిహారంపై ఒప్పందం

మృతిచెందిన రైతు కుటుంబానికి గుత్తేదారు పరిహారం చెల్లించే వరకు అంత్యక్రియలు నిర్వహించేదిలేదని మృతుని కుటుంబీకులు భీష్మించడంతో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కంచర్ల భూపాల్‌రెడ్డి గుత్తేదారు టి.విజయేందర్‌రెడ్డితో ఫోన్లో సంప్రదింపులు జరిపారు. ఈ మేరకు ఆయన వద్ద మేనేజర్‌గా పనిచేస్తున్న మహ్మద్ సత్తార్ గ్రామానికి వచ్చి తమ లోపం వల్ల కాల్వకట్ట తెగి, ఆవేదనతో రైతు మృతిచెందడంతో మానవతా దృక్పథంతో మృతుని కుటుంబానికి రూ.4లక్షలు పరిహారంగా చెల్లిస్తామని ఒప్పంద పత్రం రాసి నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీశైలం, లక్ష్మయ్య, సర్పంచి ఆవుల అయిలయ్యల సమక్షంలో మృతుడి కుటుంబీకులకు అందజేశారు.

విధుల నుంచి తొలగింపు

నిడమనూరు,న్యూస్‌టుడే: మండల పరిధిలోని ముప్పారం గ్రామపంచాయతికి చెందిన సోమవారిగూడెం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కస్తూరి నందికేశ్వర్ (57)ను విధుల నుంచి తొలగించారని సోమవారం నిడమనూరు మండల విద్యాధికారి లావురి బాలునాయక్ వెల్లడించారు. ఈయన వివిధ రాష్ట్రాల యునివర్సిటీ, పదో తరగతి, ఇంటర్ బోర్డు, కాలేజీలకి సంబందించిన నకిలీ ధ్రువపత్రాల తయారీ ముఠాలో నిందితుడని, ఈ ముఠాను ఈ నెల 14న సికింద్రాబాద్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. శనివారం నల్గొండ డీఈవో చంద్రమోహన్ అయనను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఎంఈవో వెల్లడించారు.

సేంద్రియ వ్యవసాయంలో మంచి ఫలితాలను సాధిస్తున్న ప్రాంతాల్లో మేళ్లచెరువు మండలం లోని రామాపురం, ఎర్రగట్టు తండా గ్రామాలను ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఈ రెండు గ్రామాలకు చెందిన రైతులు కొందరు సేంద్రియ విధానంపై పట్టు సాధించారు. వరితో పాటు కూరగాయలను పండిస్తున్నారు. ఎలాంటి రసాయన మందుల అవశేషాలు లేని నాణ్యమైన పంట ఉత్పత్తులను మార్కెట్ చేస్తున్నారు. తద్వారా ఆర్థిక పురోగతికి బాటలు వేసుకుంటు న్నారు. దాదాపు పదేళ్ల క్రితం మండల వ్యవసాయాధికారిగా పనిచేసిన శ్యాంసుందర్‌రెడ్డి వీరికి దారి చూపారు. ఎన్పీఎంలో సీఏగా పనిచేసిన రామాపురానికి చెందిన మైలా శ్రీనివాస రావు అదే బాటను అనుసరిస్తూ ఎర్రగట్టుతండాకు చెందిన బేత వెంకటరెడ్డి అనే రైతు ద్వారా మరో పది మంది రైతులను తమ బాటలో నడిపిస్తున్నారు. ఇలా ఒకరికి ఒకరు తోడై.. పది మందితో కూటమై.. ఆర్థిక ప్రగతికి పునాదులు వేసుకుంటున్నారు. మిగతా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. - మేళ్లచెరువు, న్యూస్‌టుడే


శ్రీనివాసరావు తయారు చేస్తున్న పంచగవ్య కషాయం

ఒకరికొకరు తోడై..

పదిమందితో కూటమై..

సేంద్రియ వ్యవసాయంలో స్ఫూర్తిగా నిలుస్తున్న రైతులు

కూరగాయల సాగులోనూ ఇదే విధానం అమలు


రామాపురం తోటలో కాసిన బీర, దోస కాయలు


ఎర్రగట్టుతండాలో సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న వరి పొలం

సొంతంగా తయారీ

మైలా శ్రీనివాసరావుతో పాటు ఎర్రగట్టుతండా రైతు లంతా వేప, నిమ్మ, పంచ గవ్య కషాయాలను సొంతంగా తయారు చేసు కుంటున్నారు. ఎలాంటి తెగులు వచ్చినా.. సొంతం గానే తెగులును కనిపెట్టగల సామర్థ్యాన్ని పొందారు. ఆవు పంచకాన్ని శ్రద్ధతో పట్టుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే.. వారు రసాయన ఎరువులను మర్చిపోయారని వ్యవసా యాధికారులూ చెబుతుం డటం గమనార్హం.



మార్కెట్ చేస్తున్నా..: వెంకటరెడ్డి, రైతు, ఎర్రగట్టుతండా

నేను ఆరెకరాల్లో సేంద్రియ వ్యవసాయం చేస్తాను. దాదాపు పదేళ్ల నుంచి నాతో పాటు మా ఊరి వాళ్లు పదిమంది ఇలాగే వరిపంట పండిస్తున్నారు. దిగుబడులు సాధారణం కంటే అటు ఇటుగా వస్తున్నా.. పంట దిగుబడుల్లో నాణ్యత ఉంటుంది. ఏటా దిగుబడులు పెరుగుతుంటాయి. అందుకే రైతు కుటుం బాల వాళ్ల ఈ బియ్యాన్నే తింటున్నాం. ఎవరికైనా కావాలంటే విక్రయిస్తున్నాం. మార్కెట్ కూడా చేస్తున్నాను. పంచగవ్య, ఇతర కషాయాలను మేమే తయారుచేసుకుటున్నాం.



ఎనిమిదేళ్ల నుంచి చేస్తున్నాం..

బాణోతు కోట్యా, రైతు, ఎర్రగట్టుతండా

నాకున్న పొలంలో ఒక ఎకరం వరకు సేంద్రియ వ్యవసాయం చేస్తున్నాను. ఎనిమిదేళ్ల నుంచి వరి పంట పండిస్తున్నాను. సాధారణ సాగు కంటే ఈ సాగుకు ఎకరానికి రూ.4 వేల వరకు ఖర్చు తగ్గుతుంది. పొలంలో ఎలాంటి తెగులు కనిపించినా పురుగులు, తెగుళ్ల మందులు పిచికారి చేయం. చెట్ల ఆకులు, ఆవు మూత్రంతో తయారు చేసిన మందులతోనే నివారణ చర్యలు చేపడతాం. మేం పండించిన ధాన్యాన్ని మేమే వాడు తున్నాం. ఇతరులకు కావాలంటే ఇస్తాం. మాలాగా అందరూ ఈ విధానాన్ని పాటిం చేలా చేస్తాం.

పట్టు చిక్కింది



మైలా శ్రీనివాసరావు, రైతు, రామాపురం

సేంద్రియ వ్యవసా యంలో మంచి పట్టు చిక్కింది. 2007-08 వరకు ఎన్పీఎం విభా గంలో క్లస్టరు యాక్టివిస్టుగా పనిచేసిన అను భవం ఇప్పుడు బాగా ఉపయోగపడుతోంది. సీఏగా పనిచేస్తున్న కాలంలో ఎర్రగట్టుతం డాలో వెంకటరెడ్డి అనే రైతు ద్వారా 30 మందికి ఈ విధానాన్ని అలవాటు చేశాం. అప్పటి ఏవో శ్యాంసుందర్‌రెడ్డి సూచనలు పాటించాను. గతేడాది వరి పంట వేశా. మాకున్న ఎనిమిది ఎకరాల్లో ఇప్పుడు ఒక ఎకరంలో బీర, దోస, బెండ, గోరు చిక్కుడు, చిక్కుడు వంటి కూరగాయలు పండిస్తున్నా. ఇప్పటికి రూ.25 వేలు వచ్చాయి. కోదాడ, హుజూర్‌నగర్ మార్కెట్‌లో విక్రయిస్తున్నా. పంట ఉత్పత్తులే కాకుండా.. కషాయాలు కూడా కొంతమంది కోదాడలో ఇదే విధానం పాటిస్తున్న పెద్ద రైతులకు విక్రయిస్తు న్నాను. వినియోగదారుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఏటా సాగు విస్తీర్ణం పెంచుతా. నాణ్యమైన ఉత్పత్తులను అడుగుతున్నారు. కాబట్టి ఆర్థికంగా పుంజుకోవచ్చని నా నమ్మకం.

కృషీవలుడు

మఠంపల్లి, న్యూస్‌టుడే : రైతులు విద్యావంతు లైతే వ్యవసాయం అభివృద్ధి చెందుతుందన్న జ్యోతిరావుపూలే మాటలను అక్షరాల నిజం చేశారు మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామా నికి చెందిన శాగంరెడ్డి గోపాల్‌రెడ్డి. ఎంఏ ఆంగ్లం, అర్థశాస్త్రం పూర్తి చేసిన ఆయన వ్యవసాయంపై ఉన్న మక్కు వతో 1994లో హలం పట్టారు. ఆధునిక పద్ధతుల్లో ఉద్యానవన పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించారు. ప్రధానంగా మామిడి, నిమ్మ, బత్తాయి, పుచ్చ, వివిధ కూరగాయలను గో-ఆధా రిత సేంద్రియ ఎరువులతో సాగు చేసి లాభాలు గడించారు. శ్రీ వరి సాగులో ఎకరానికి 1010 రకం ధాన్యం 45 క్వింటాళ్లు పండించారు. 23 కేజీల బరువున్న పుచ్చ, 2.2 కిలోలు బరు వున్న మామిడి కాయలు పండించి రాష్ట్ర, కేంద్ర ఉద్యానవన శాఖల నుంచి జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందుకున్నారు. తండ్రి నుంచి వారస త్వంగా వచ్చిన ఆరు ఎకరాలను ఇరవై ఏళ్లలో స్వయం కృషితో 60 ఎకరాలకు పెంచారు. ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవ సాయ దిగుబడులు పెంచేందుకు చేపట్టిన ఛత్తీస్‌ఘడ్, నవంబరు 14న కేంద్ర ఉద్యానవనశాఖ చేపట్టనున్న ఇజ్రా యిల్ పర్యటనకు ఆయా ప్రభుత్వాల తర పున వెళ్లనున్నారు.


గోపాల్‌రెడ్డి పండించిన యలమంద రకం మామిడి (వీటిలో కొన్ని 2.2కిలోల బరువున్నాయి)

☛ కేంద్ర ప్రభుత్వం నుంచి గుర్తింపు

☛ ఇజ్రాయిల్ పర్యటనకు ఎంపిక

అందుకున్న బహుమతులు

★ 2010-11లో 23 కిలోల బరువున్న పుచ్చకాయను పండించి అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుంచి జ్ఞాపిక, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు

★ అదే సంవత్సరం 2.2కిలోల బరువున్న ఎల మంద రకం మామిడికాయను పండించి అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచారు.

★ 2014లో తొలి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ రైతుగా ఎంపికై రూ.10వేలు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. డీఆర్‌ఆర్ తదితర శాఖల నుంచి పలుమార్లు జ్ఞాపి కలను అందుకున్నారు.





నేటి విద్యార్థులు అటు చదువు లోనూ ఇటు క్రీడల్లోనూ సత్తా చాటుతూ దూసుకెళ్తు న్నారు. కనీస వసతులు లేకపోయినా, ఆర్థిక ఇబ్బం దులు చుట్టుముట్టినా మొక్కవోని లక్ష్యంతో క్రీడల్లో రాణిస్తూ శెభాష్ అనిపించు కుంటున్నారు. జాతీయస్థాయిలో రాణించడమే కాదు. ..అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి దేశా నికి పేరు తెస్తామంటున్నారు యువ క్రీడా కెరటాలు. నిత్య సాధన.. నిరంతర తపనే క్రీడా ప్రతిభకు కొల మానమని నిరూపిస్తున్నారు. నేడు జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులపై 'న్యూస్‌టుడే' కథనం... - నల్గొండ టౌన్, న్యూస్‌టుడే.

నిత్య సాధన.. నిరంతర తపన

★ వివిధ క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణిస్తున్న యువత

★ నేడు జాతీయ క్రీడల దినోత్సవం



తైక్వాండో తేజం సాయికృష్ణ..

నల్గొండ పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన అల్వాల సాయికృష్ణ తైక్వాండో క్రీడలో జాతీయస్థాయిలో రాణిస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. స్థానిక ప్రగతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదు వుతున్నారు. మూడోతరగతి నుంచే తైక్వాండో పట్ల ఆసక్తి చూపడంతో తల్లి దండ్రులు అతని అభిరుచి మేరకు ఈ అంశంలో శిక్షణ ఇప్పించడం మొదలె ట్టారు. పట్టణంలోని కోచ్ యాకస్వామి దగ్గర సాయికృష్ణ తైక్వాండో క్రీడా పాఠాలు నేర్చుకున్నారు. ఇప్పటి వరకు తైక్వాండోలో జిల్లాస్థాయిలో 25 సార్లు, రాష్ట్రస్థాయిలో 15 సార్లు, జాతీయస్థాయిలో 5 సార్లు పాల్గొని ఉత్తమ ప్రదర్శనతో బహుమతులు, ప్రశంస పత్రాలు, పతకాలు సాధించారు. ఇటీవల మలేషియాలో జరిగిన అంతర్జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు సైతం ఎంపికయ్యారు. చదువులో రాణించి ఉన్నత ఉద్యోగం సాధించాలని, తైక్వాం డోలో అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరు తేవాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నానని సాయికృష్ణ చెబుతున్నారు.



అథ్లెటిక్స్‌లో మెరుస్తున్న నవ్యశ్రీ..



నల్గొండ పరిధిలోని కొండారం గ్రామానికి చెందిన నవ్యశ్రీ ప్రస్తుతం నల్గొండ ప్రభుత్వ బాలికల జూనియర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతు న్నారు. ఒక వైపు చదువులో ఉత్తమ ఫలితాలు సాధిస్తూనే అథ్లెటిక్స్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారు. 800, 1500 మీటర్ల రన్నింగ్ విభాగాల్లో ఇప్పటి వరకు జిల్లాస్థాయిలో 20 సార్లు, రాష్ట్రస్థాయిలో 10 సార్లు, జాతీ యస్థాయిలో 4 సార్లు పాల్గొని పలు పతకాలు, ప్రశంస పత్రాలు అందుకున్నారు. పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహం వల్లే అథ్లెటిక్స్ పోటీల్లో రాణిస్తున్నానని నవ్యశ్రీ చెబుతున్నారు. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో పాల్గొనాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని వివరించారు.



బాక్సింగ్‌లో మణిచందర్ పంచ్‌కు పతకాలు..



నల్గొండ పట్టణంలోని రాజ్‌నగర్ ప్రాంతానికి చెందిన మణిచందర్ బాక్సింగ్‌లో రాష్ట్ర, జాతీ యస్థాయిలో ప్రతిభ కనబ రుస్తున్నారు. ఇటీవల నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియర్ ప్రభుత్వ వృత్తి విద్యా జూని యర్ కళాశాలలో పీఈటీ ద్వితీయ సంవత్సరం పూర్తిచేశాడు. మణిచందర్‌లో ఉన్న పట్టుదలను వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్, తేజ గుర్తించి బాక్సింగ్‌లో మెలకువలు నేర్పించడంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిం చడం మొదలెట్టారు. మణిచందర్ రాష్ట్రస్థాయిలో 6 సార్లు, జాతీయస్థాయిలో ఒకసారి పాల్గొని పలు పతకాలు, ప్రశంస పత్రాలు అందుకున్నారు.



హ్యాండ్‌బాల్‌లో రాణిస్తున్న నాగజ్యోతి

నల్గొండ పట్టణం పెద్దబండకు చెందిన నాగ జ్యోతి హ్యాండ్‌బాల్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఈమె ప్రస్తుతం నల్గొండ ఎన్జీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. చిన్ననాటి నుంచే తనకు ఇష్టమైన క్రీడ హ్యాండ్‌బాల్‌లో పట్టు సాధించి అందులో రాణిస్తున్నారు. నిరుపేద కుటుం బమైన కృషి, పట్టుదలతో కష్టపడి చదువుతునే క్రీడల్లో సత్తా చాటుతు న్నారు. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో 10 సార్లు, జాతీయస్థాయిలో 3సార్లు పాల్గొని పతకాలు, ప్రశంస పత్రాలు అందుకుంది. హ్యాండ్‌బాల్‌తో పాటు హాకీ క్రీడలో పలుమార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబ ర్చింది. హ్యాండ్‌బాల్‌లో మెరుగ్గా శిక్షణ తీసుకుని అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే తన లక్ష్యమని నాగజ్యోతి చెబుతున్నారు.



కబడ్డీలో దూసుకెళ్తున్న శ్రీకాంత్..



పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన దుగ్యాల శ్రీకాంత్ కబడ్డీ క్రీడలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటుతు న్నారు. అతడు ప్రస్తుతం నల్గొండ మమత హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్నారు. చిన్ననాటి నుంచి కబడ్డీ క్రీడ అంటే అత డికి ఇష్టం. కబడ్డీపై ఉన్న ఆసక్తితో అయిదోతరగతి నుంచే సాధన ప్రారంభించి జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటడం మొదలెట్టారు. ఇప్పటి వరకు జిల్లాస్థాయిలో 10సార్లు, రాష్ట్ర స్థాయిలో 2సార్లు, జాతీయ స్థాయిలో ఒకసారి పాల్గొని పలు ప్రశంస పత్రాలు సాధించారు. మరికొన్ని సందర్భాల్లో జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించారు.

ఫుట్‌బాల్‌లో సాయిచంద్ర సిద్దార్థ్ దూకుడు..



నల్గొండ పట్టణానికి చెందిన బొమ్మపాల సాయి చంద్ర సిద్ధార్థ్ ఫుట్‌బాల్ క్రీడలో హవా చాటుతు న్నాడు. ప్రస్తుతం హాలీయా మండల కేంద్రంలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ఎనిమిదో తరగతి నుంచే ఫుట్ బాల్ క్రీడలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించడం మొదలెట్టారు. తన తండ్రి గిరిబాబు కోచ్‌గా మారి నిత్యం సిద్ధార్థ్‌కు ఫుట్‌బాల్‌లో మెలకువలు నేర్పించి తోడ్పాటు అంది స్తున్నారు. సిద్ధార్థ్ ఫుట్‌బాల్ క్రీడలో ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో ఎనిమిది సార్లు, రాష్ట్ర స్థాయిలో రెండు సార్లు, జాతీయ స్థాయిలో ఒకసారి ఆడి పలు ప్రశంస పత్రాలు, పతకాలు అందుకున్నారు.



వైకల్యాన్ని జయించి..

రచయితగా రాణించి



చిత్రసీమలో అంచెలంచెలుగా ఎదుగుతున్న జీకే శ్రీనివాస్

జానపదాలే రచనకు ఉత్ప్రేరకాలు


రచయిత జీకె.శ్రీనివాస్

నీలగిరి, న్యూస్‌టుడే: బడిలో అందరి లాగా ఆడా లని, పరిగెత్తాలని ఉన్నా తన కాలు అవిటితనం అతడికి సహకరించలేదు.. తనకున్న వికలత్వంతో కుంగిపో కుండా చదువుపైన ధ్యాస పెట్టారు.. పేదరికం వెంటా డినా, నడవడానికి కాలు సహకరించకపోయినా పట్టుద లతో ఎంఏ పూర్తి చేశారు. తనకు అత్యంత ఇష్టమైన జాన పదాలు రాస్తూ సంగీత కళాకారులు, రచయితల వద్ద మెలకువలు నేర్చుకున్నారు. సినిమా పాటల రచయితగా నిలదొక్కుకుంటున్నారు. మిస్ లీలావతి చిత్రంలో కోరికలే సుడిగుండమై.. సరసమే సరిహద్దు దాటె...పై ఎదను మీటెనులే.. అంటూ సాగిన ప్రేమ కావ్యం, నా హృదయం పగిలిన అద్దమై ... మరణానికి సైతం సిద్ధమై అంటూ "ఒక క్రిమినల్ ప్రేమకథ" చిత్రంలోని ఈ పాట కుర్రకారు సెల్‌ఫోన్ రింగుటోన్‌గా రింగుమంటోంది... అతడు ఏ పాట రాసినా ప్రాస కుదురుతుంది.. భావం స్పష్టంగా ఉంటుంది. చిత్రసీమలో అంచెలంచలుగా ఎదు గుతున్నారు నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలంలోని మారుమూల గ్రామం కన్నెకల్‌కు చెందిన జీకే శ్రీనివాస్.

ఇప్పటి వరకు 500కు పైగా పాటలు..

అక్షర జ్ఞానం తెలియని నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదుతున్నపుడే కవితలు, పాటలు రాయడం మొదలుపెట్టారు. ఉన్నత విద్యనభ్యసిస్తూ సంగీతం మాస్టర్ పురుషోత్తమాచార్యులు వద్ద మెలకువలు తెలుసుకుని తన రచనకు పదును పెట్టారు. నల్గొండకు చెందిన టీఎస్ విలియమ్స్ ద్వారా సంగీత దర్శకుడు ప్రవీణ్ ఇమ్మడితో పరిచయం ఏర్పడగా "ఒక క్రిమినల్ ప్రేమకథ" చిత్రానికి పాట రాసే అవకాశమొచ్చింది. ఆ పాటకు మంచి ఆదరణ పొందటంతో మిస్ లీలావతి చిత్రానికి రాయడానికి అవకాశం ఇవ్వడంతో రెండు పాటలు రాశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న లిప్ స్టిక్ సినిమాకు అయిదు పాటలు శ్రీనివాస్ రాశారు. భక్తి కావ్యాలు, జానపదాలు, ఉద్యమాల పాటలు ఇప్పటి వరకు 500లకు పైగా రాశారు.

జానపదంతోనే పద ప్రయోగం

జీకే శ్రీనివాస్

గ్రామాల్లో అనేక మంది పాడుకునే జాన పదం పాటలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఇప్పటికీ జానపదం బాణీలు వచ్చేలా పద ప్రయోగం చేస్తూ పాటలు రాస్తాను. పదం, ప్రాస, భావం పాటకు ప్రధానంగా ఉండా లని నమ్ముతాను. జానపద గేయాలు, పద్యాలు రాస్తూనే అనేక భక్తి గీతాల ఆల్బ మ్‌లకు పాటలు రాశాను. ఇటీవలే ఓ నిర్మాత పాటలు రాయడాని అవకాశం ఇచ్చారు. లిప్‌స్టిక్ చిత్రానికి రాసిన పాటలు బాగా వచ్చాయి. మంచి పేరు వస్తుందని ఆశిస్తున్నాను. సంగీత దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ కొన్ని బాణీలు విని బాగు న్నాయని ప్రశంసించారు.


ప్రముఖ సంగీత దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్‌తో శ్రీనివాస్

పని చేస్తూ.. పని కల్పిస్తూ..

● స్వయం ఉపాధి బాటలో మహిళలు

● ఆత్మవిశ్వాసంతో ఎదగాలన్నదే లక్ష్యం

వారంతా మధ్య తరగతికి చెందిన మహిళలు.. ఆర్థిక సమస్యలు, సాధకబాదకాలు ఎలా ఉంటాయో వారికి అను భవమే.. ప్రతి ఆర్థిక అవసరా నికి కుటుంబ పెద్దపై ఆధారప డడం, రోజురోజుకు పెరుగు తున్న ఖర్చులతో ప్రతి పైసా సంపాదనకు ఎంత కష్టపడాల్సి వస్తుందో నిత్యం చూస్తున్నవారే. . తమకున్న తెలివితేటలను ఉప యోగించుకుని కుటుంబ ఆర్థిక అవసరాలకు చేదోడుగా నిలవాలని నిర్ణయించుకు న్నారు. ఇదే విషయాన్ని తమ జీవిత భాగస్వామితో చర్చించి పక్కా ప్రణాళికతో స్వయం ఉపాధి దిశగా ముందుకు అడుగేశారు. ఒకరు దుస్తుల తయారీ రంగంలో పదిమందికి ఉపాధి కల్పిస్తూనే ఆదాయాన్ని సమ కూర్చుకుంటుండగా, మరొకరు విస్తళ్ల తయారీలో వేగంగా దూసుకువెళుతున్నారు. చిట్యాల మండలానికి ఇద్దరి మహిళలపై ప్రత్యేక కథనం.

– చిట్యాల, న్యూస్‌టుడే

ఉపాధి కల్పన

తాను పనిచేసుకుంటూనే పది మందికి ఉపాధి కల్పిస్తున్నారు గుండ్రాం పల్లికి చెందిన పాపని వనజ. పదేళ్ల క్రితం ఖాళీగా ఇంటి పట్టున కూర్చో వడం ఎందుకని తనకు అప్పటికే వచ్చిన కుట్టుపనిని స్వయం ఉపాధి మార్గంగా ఎంచుకున్నారామె. దీనికితోడు ఆధునిక డిజైన్లతో దుస్తుల తయారీ, బెడ్‌షీట్లు, పిల్లో కవర్లు, దీవాన్‌సెట్లు వంటివి కూడా తయారు చేసే కోర్సులో శిక్షణ పొందారు. గ్రామంలో మరికొంత మందిని చేరదీసి తనకు వచ్చిన కళను నేర్పించారు. తన భర్త సహకారంతో ఇతర ప్రాంతాల నుంచి ఆర్డర్లు తెచ్చుకుని గ్రామంలోని పలువురు మహిళలకు పీస్ పద్ధతిలో పని కల్పించి వారికి కూడా నెలకు రూ.4వేల నుంచి రూ. 5వేల ఆదాయ మార్గాన్ని కల్పించారు. తాను రూపొందించిన డ్రెస్ మెటీ రియల్‌ను హైదరాబాద్, భూదాన్‌పోచంపల్లి మార్కెట్లతోపాటు వివిధ చేనేత ప్రదర్శనలకు వెళ్లే వారికి కూడా విక్రయిస్తున్నారు. ఇంటి పట్టునే ఉంటూ వనజ నెలకు రూ.40వేల దాకా ఆదాయం సంపాదిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దుస్తుల క్రయవిక్రయాలు చేప ట్టాలని లక్ష్యంగా నిర్ణయించకున్నానని ఆమె వివరించారు. ఆత్మవిశ్వాసంతో ఏదైనా సాధించొచ్చని చెబుతున్నారు.


మార్కెట్‌కు సిద్ధం చేసిన దుస్తుల మెటీరియల్‌తో వనజ



2,500 నుంచి 8వేల ఉత్పతి దాకా

చిట్యాలకు చెందిన మెండె పార్వతి దంప తులు ఒక ప్రైవేటు పరిశ్రమలో పనిచేసేవారు. కొన్ని కారణాల వల్ల పరిశ్రమ మూతపడడంతో పార్వతి దృష్టి స్వయం ఉపాధివైపు మళ్లింది. తనకు వచ్చిన ఆలోచనను భర్తతో చర్చించి 2000 సంవత్సరంలో విస్తళ్ల తయారీ యూని ట్‌ను రూ.50వేల వ్యయంతో ప్రారంభించారు. రోజుకు 2వేల పైచిలుకు విస్తళ్లు తయారుచేసే వారు. రోజుకు కనీసంగా రూ.300 గిట్టుబాట య్యేది. కష్టపడి పనిచేసి విస్తళ్ల యూనిట్ సామ ర్థ్యాన్ని క్రమంగా పెంచుకున్నారు. చిత్తశుద్ధితో పార్వతి సాగిస్తున్న కృషిని గుర్తించి బ్యాంకర్లు సహకరించారు. ప్రస్తుతం రోజుకు ఒక్కొక్కటి 8 వేల విస్తళ్లు తయారు చేసే రెండు ఆటోమెటిక్ యంత్రాలను సమకూర్చుకున్నారు. విస్తరిపై నాలుగు పైసల లాభం చూసుకుని వ్యాపారం సాగిస్తున్నారు. 12 మందికి ఉపాధి కల్పిస్తు న్నారు. వారికి నెలకు రూ.5వేల దాకా ఆదాయం లభిస్తోంది. తయారుచేసిన విస్తళ్లను నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, చిట్యాల, రామన్నపేట ప్రాంతాల్లో ఆర్డర్లపై విక్రయిస్తున్నారు. పక్కా ప్రణాళికతో ముందుకు వెళితే మహిళలు సాధిం చలేని ఉండదని నిరూపిస్తున్నారు పార్వతి.

ఆటలకు ప్రోత్సాహం శూన్యం



మైదానం లేని రుస్తాపూర్ ఉన్నత పాఠశాల

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే:

జీవితపు బాటను మార్చే ఆటపై పాలకుల నిర్లక్ష్య నీడలు కమ్ముకుంటున్నాయి. శారీరక, మానసికోల్లాసం క్రీడలతోనే సాధ్యమంటూ ఊకదంపుడు ప్రసంగాలతో హోరెత్తిస్తున్న నేతలు వాటి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు శూన్యం. ధ్యాన్‌చంద్ పుట్టిన రోజున ప్రతి సంవత్సరం క్రీడా దినోత్సవాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి పాఠశాలలకు ఎలాంటి క్రీడా పరికరాలను ప్రభుత్వం ఇవ్వడం లేదు. క్రీడా నిధులను సైతం కేటాయించడం లేదు. పాఠశాల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తారు. కాని ఈ క్రీడలకు ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకుండా మండలస్థాయి, డివిజన్, జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యాయామ ఉపాధ్యాయులు దాతల సహకారంతో నిర్వహించడం కష్టంగా మారింది. దీంతో పోటీలు, ఎంపికలు పెట్టకుండానే తూతూ మంత్రంగా గుట్టుచప్పుడు కాకుండా ఎంపికలు నిర్వహించి టీమ్‌లను ఎంపిక చేస్తున్నారు. డివిజన్, జిల్లా స్థాయిలకు తీసుకెళ్లడానికి పాఠశాలల్లో త్రీఆర్స్ ఉండటంతో ప్రధానోపాధ్యాయులు ఎవరూ కూడా సహకరించకపోవడంతో విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడానికి ఆటంకం కలుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచే క్రీడలను నిర్వహించినట్లయితే మంచి ఫలితాలు పొందవచ్చు. కనీసం జాతీయ క్రీడా దినోత్సవం రోజైనా ప్రభుత్వ ఖర్చులతో క్రీడలు నిర్వహించాలని, క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందించి క్రీడాకారులను ప్రోత్సహించాలి.

మైదానం ఉన్నా.. మాస్టారు లేరు

బీబీనగర్, న్యూస్‌టుడే: కబడ్డీ ఆటకు చిరునామాగా నిలిచిన బీబీనగర్ మండలం జమిలాపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అన్ని వసతులున్నా విద్యార్థులకు ఆటలు నేర్పించే ఉపాధ్యాయుడు లేరు. దీంతో విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలు బయటకు రావడం లేదు. మండలంలో 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 5 పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు. మగ్దుంపల్లి, చిన్న రావులపల్లి, జమిలాపేట్ గ్రామాల్లోని మూడు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు లేరు.

శిక్షకుడున్నా.. ఆట స్థలం లేదు

తుర్కపల్లి, న్యూస్‌టుడే: తుర్కపల్లి మండలంలోని రుస్తాపూర్ ఉన్నత పాఠశాలలో క్రీడా రంగం పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఇక్కడ 176 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సరైన మైదానం లేక విద్యార్థులు ఆటల్లో వెనకబడి పోతున్నారు. ఇక్కడ మరో విశేషమేమిటంటే విద్యార్థులు ప్రార్థన చేయటానికి కూడా స్థలం సరిపోవటం లేదు. మంచి శిక్షకుడు ఉన్నప్పటికీ సరైన ఆట స్థలం అందుబాటులో లేకపోవటంతో విద్యార్థులు నిరాశ చెందుతున్నారు. అసౌకర్యాలతో ఇబ్బందులు పడుతూనే పాఠశాల నుంచి విద్యార్థులు కబడ్డీ, పరుగు పందెం, షాట్‌పుట్ రంగాలలో రాణిస్తున్నారు. మంచి నైపుణ్యం కలిగి ఉన్నా మరింత శిక్షణ పొందే అవకాశాలు లేక క్రీడల్లో విద్యార్థులు వెనకబడిపోతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు క్రీడా స్థలం కేటాయించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వం నుంచి సహకారం లేదు:



సాయిరాజ్, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడ

ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు నిధులు మంజూరు చేయడం లేదు. నేను ఇప్పటి వరకు రెండుసార్లు జాతీయస్థాయిలో, 8సార్లు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో, చాలాసార్లు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. క్రీడలకు ప్రోత్సాహన్ని అందించి క్రీడాకారులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుకుంటున్నాను. క్రీడాకారులకు కూడా క్రీడా దుస్తులు పంపిణీ చేసి ఆదుకోవాలి.

క్రీడలకు అధిక నిధులు కేటాయించాలి:



వెలది విశ్వజ్ఞాచారి, పీడీ, జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల

ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠశాలలకు క్రీడా పరికరాలను అందిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభ గల క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి మంచి క్రీడాకారులుగా తయారు చేసేందుకు వ్యాయామ ఉపాధ్యాయులకు అవకాశం ఉంటుంది. మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనే విద్యార్థులకు రవాణా భత్యాలకు ప్రభుత్వం చేయూతను అందిస్తే క్రీడాకారులు ఎంత దూరమైనా వెళ్లి క్రీడల్లో పాల్గొనడానికి అవకాశాలు ఉంటాయి. చదువు కోసం ఏ విధంగానైతే నిధులు కేటాయిస్తారో అదే విధంగా నిధులను కేటాయిస్తే క్రీడలకు ప్రోత్సాహం లభిస్తుంది.

క్రీడలకు ఎలాంటి నిధులు మంజూరు కాలేదు:



గోపతి గోపయ్య, ఎంఈవో

పాఠశాలల్లో క్రీడలకు గత రెండేళ్ల నుంచి ఎలాంటి నిధులు మంజూరు కావడం లేదు. గతంలో మండల స్థాయి క్రీడాపోటీలు వైభవంగా నిర్వహించి, ఎంపికలు చేసేవారు. కాని దాతలు ముందుకు రాకపోవడంతో నిర్వహించలేకపోయాం ఆగస్టు 15న క్రీడలు నిర్వహించుకోవాలని చెప్పాం. కాని 3ఆర్ఎస్ కార్యక్రమం ఉండటంతో ఇబ్బందులు ఏర్పడుతాయని కొన్ని పాఠశాలల్లో ఆటలు నిర్వహించలేదు.

ఉపాధ్యాయులు బోధన సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాలి

నడిగూడెం, న్యూస్‌టుడే: మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ డిప్యూటీ సెక్రటరీ రూపాదేవి పేర్కొన్నారు.




నడిగూడెం గురుకుల పాఠశాలలో మాట్లాడుతున్న డిప్యూటీ సెక్రటరీ రూపాదేవి

సోమవారం నడిగూడెం గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను పరిక్షించేందుకు ఏర్పాటు చేసిన ఎన్‌క్యూపీ (న్యూ క్వాలిటీ పాలసీ) కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని పలు పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను పరీక్షించి పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు డిజిటల్ నైపుణ్యాన్ని ఉపయోగించుకుని విద్యార్థులకు తరగతులు బోధించాలని కోరారు. పలు పాఠశాలల నుంచి వచ్చిన విషయ నిపుణులచే తరగతులను పరీక్షించారు. కార్యక్రమంలో రీజినల్ సమన్వయ కర్త సక్రూనాయక్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వర్లు, పలు పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్, విషయ నిపుణులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధికి కృషి

పెన్‌పహాడ్, న్యూస్‌టుడే: ప్రభుత్వం మహిళల స్వయం అభివృద్ధికి కృషి చేస్తుందని డీఆర్‌డీవో సుందరి కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం పెన్‌పహాడ్‌లోని సంఘమిత్ర కార్యాలయంలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2016-



మాట్లాడుతున్న డీఆర్‌డీవో కిరణ్‌కుమార్

17 ఆర్థిక సంవత్సరంలో మహిళా సమాఖ్య నిర్వహణపై సమీక్ష జరిపారు. మహిళలు స్వయం అభివృద్ధి సాధించేందుకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వందశాతం పూర్తిచేయించి జిల్లాకు గుర్తింపును తేవాలన్నారు. ఏపీఎం అజయ్ నాయక్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రణపంగ నాగేంద్ర, కోశాధికారి సురుగు శైలజ, కార్యదర్శి సోమ్లి, ఆడిటర్ మల్లేష్, సీసీలు చెన్నయ్య, పద్మావతి, వివిధ గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులు, వీబీకేలు తదితరులు పాల్గొన్నారు.

దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

★ అత్తింటికి చెందిన ఐదుగురిపై హత్య కేసు నమోదు

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: అత్తింటికి చెందిన వారి దాడిలో తీవ్రంగా గాయపడిన కొత్త అశోక్‌రెడ్డి(29) అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఖమ్మం నగరం అగ్రహారంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఖానాపురంహవేలి పోలీసు స్టేషన్‌లో ఐదుగురిపై హత్య కేసు నమోదు అయ్యింది. సీఐ నాగేంద్రాచారి కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన కొత్తా అశోక్‌రెడ్డి ఖమ్మం అగ్రహారానికి చెందిన గువ్వల అంజలిని కులాంతర వివాహం చేసుకున్నారు. గత రెండేళ్లుగా ఆయన ఇక్కడే నివాసం ఉంటున్నారు. ఇల్లు మరమ్మతు చేయించుకునేందుకు అతని వద్ద ఉన్న రూ.30 వేల నగదును ఇవ్వాలని అత్త రుక్మిణమ్మ అడగడంతో అశోక్‌రెడ్డి అందుకు నిరాకరించారు. ఈ విషయమై అంజలితోనూ ఘర్షణపడ్డాడు. దీంతో ఆగ్రహించిన అత్త రుక్మిణమ్మ, మామ రాఘవులు, బావమరుదులు తిరుపతయ్య, నాగరాజు, లాజరు కలిసి ఈనెల 22న అశోక్‌రెడ్డిని దాడిచేసి కొట్టారు. తలకు తీవ్రంగా గాయాలైన అతణ్ని బంధువులు హైదరాబాదులో గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం అశోక్‌రెడ్డి మృతిచెందాడు. అతనికి రెండేళ్ల కుమారుడు ఉండగా భార్య అంజలి గర్భిణి. మృతుని సోదరుడు బద్దం వంశీచంద్‌రెడ్డి ఫిర్యాదు మేరకు అత్తమామలు, బావమరుదులు ఐదుగురిపై హత్యకేసు నమదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వివరించారు.

కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కేజీబీవీ ఉద్యోగులు, పాల్గొన్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాకు ఆ సంఘం ఆధ్వర్యంలో నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీహెచ్ రాములు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం కలెక్టర్ కె.సురేంద్రమోహన్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ధనమూర్తి, ఎన్.సోమయ్య, నాగమణి, మంగ, లక్పతినాయక్, సయ్యద్, ఎన్వీ సత్యనారాయణ, వీరారెడ్డి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

భానుపురి, న్యూస్‌టుడే: ఏకీకృత సర్వీసు నిబంధనలు రూపొందించి దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ రాములు అన్నారు. సోమవారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాలయ బేరర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, అటెండర్, స్వీపరు పోస్టులను భర్తీ చేయాలన్నారు. సెప్టెంబరు 1న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి, ప్రధాన కార్యదర్శి ఎన్.సోమయ్య, ఉపాధ్యక్షులు పి.లక్పతినాయక్, జి.నాగమణి, జిల్లా కోశాధికారి ఎస్.కె.సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ పోలీస్ కాల్పుల్లో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామిల పోరాట స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్, తెదేపా, తెరాస, భాజపా పార్టీలు ప్రపంచ బ్యాంకు విధానాలను, కార్పొరేట్ విధానాలను పోటీపడి అమలు చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ధీరావత్ రవినాయక్, పట్టణ కార్యదర్శి కుక్కడపు ప్రసాద్, వ్యకాసం జిల్లా అధ్యక్షురాలు వెలిదె పద్మావతి, నాయకులు ఎం.సైదులు, రాధాకృష్ణ, సూర్యనారాయణ, సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.



విద్యుత్తు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు







పాత ఆలయం చుట్టూ జరుగుతున్న పనులు

శరవేగంగా ఆలయ పనులు




అందాలొలికిస్తూ... అభివృద్ధి సాధిస్తూ..

యాదగిరి గుట్టలో శరవేగంగా అభివృద్ధి పనులు

తిరుమల స్థాయిలో తీర్చిదిద్దాలన్న తలంపుతో నిర్మిస్తున్న యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. కార్మికులకు ఆధునిక యంత్రాలు తోడయ్యాయి. ఘాట్ రోడ్డుతోపాటు ఆలయ ప్రాకారాలు, ప్రహరీ తదితర వాటిని తీర్చిదిద్దుతున్నారు. అలాగే ఆలయ పరిసరాల నుంచి చూస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో పచ్చదనం నిండి ఆహ్లాదాన్ని పంచుతోంది. వచ్చిన భక్తులు కూడా ఈ పనులను చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. - ఈనాడు, యాదాద్రి



పరిసర కొండలపై కొనసాగుతున్న పనులు



పచ్చని అందం



ప్రధాన ఆలయ నిర్మాణం



పనుల్లో నిమగ్నమైన కూలీలు



వంపు సొంపులు



నంద్యాల విజయంతో తెదేపా సంబరాలు



కోదాడలో మిఠాయిలు తినిపించుకుంటున్న బొల్లం, తెదేపా నాయకులు

కోదాడ, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా విజయాన్ని పురస్కరించుకుని కోదాడలో సోమవారం తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లం మల్లయ్య యాదవ్ నివాసం వద్ద తెదేపా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఏపీలో చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి నంద్యాలలో తెదేపాకు పట్టం కట్టారన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయకత్వంలో తెలంగాణాలో కూడా తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఓరుగంటి ప్రభాకర్, పురపాలక తెదేపా ఫ్లోర్ లీడర్ దండా వీరభద్రం, మండల అధ్యక్షుడు మల్లెల ఆదినారాయణ, అనంతుల ఆంజనేయులు, కొత్తా రాంబాబు, కృష్ణారావు, గోవిందు, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్టేట్ సర్వీసెస్, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, ఎస్సెస్సీ కోర్సులలో తెలంగాణ స్టడీ సర్కిల్ ఎస్సీ అభివృద్ధి శాఖ సూర్యాపేట బ్రాంచ్‌లో 100 మందికి ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నుంచి డిగ్రీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 8 వరకు టీఎస్‌స్టడీసర్కిల్.ఇన్ వెబ్‌సైట్‌లో అంతర్జాలం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

దస్త్రాల నవీకరణతో భూతగాదాలు పరిష్కారం



హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో భూ దస్త్రాల నవీకరణ వల్ల భూతగాదాలు పరిష్కారమవుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో భూ సమగ్ర సర్వే జరగనుందని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రైతు సంఘాలను ఏర్పాటు చేసి రూ.6,500 కోట్ల బడ్జెట్‌ను కేటాయించనున్నట్లు వివరించారు. తెరాస అధికారంలోకి వచ్చిన తరువాతే వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నామని చెప్పారు. హుజూర్‌నగర్ నగర పంచాయతీ అధ్యక్ష పదవి విషయంలో గతంలో ఉన్న ఒప్పందం ప్రకారం జక్కుల వెంకయ్య రాజీనామా చేశారని పేర్కొన్నారు. వెంకయ్యకు తగిన విధంగా న్యాయం జరుగుతుందన్నారు. తెరాస నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాసోజు శంకరమ్మ, జక్కుల వెంకయ్య, దొంతగాని శ్రీనివాస్, కాసోజు వెంకటాచారి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

Junior Inter

STUDY PLAN

Physics

ప్రతిభ

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- ✪ Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- ✪ For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- ✪ Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- ✪ Concentrate on Universal Formulae like,

  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$

  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- ✪ For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}$ $Nm^2 Kg^{-2}$

2) $R = \frac{25}{3}$ $J mol^{-1} k^{-1} = 2$ $Cal mol^{-1} k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant

$\sigma = 5.67 \times 10^{-8}$ $Wm^{-2} K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- ■ Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle (θ) = $\frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)

$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula

$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).

(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,

$\vec{V}$ →, $\vec{a}$ → along X

★ For an object which is slowing down

$\vec{V}$ →, $\vec{a}$ ← along X

★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2} at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration $\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. ($10 \times 2 = 20$ marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. ($6 \times 4 = 24$ marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. ($8 \times 2 = 16$ marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute



Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).

(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).

(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).

(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్ సైట్: **www.sscsr.gov.in**

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!

> జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం
> – భర్తృహరి

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం



ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

– *బి. రామారావు,* నిజామాబాద్

ఎవరు భిన్నం?



a b c

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క ☐
2. Dream క ☐
3. Elephant క ☐
4. Eye క ☐
5. Frog క ☐
6. Stick క ☐
7. Story క ☐
8. Pen క ☐

– కె.గోపాల పిళ్లై, సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: ఒకే ఒకటి: 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం : a


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

– *షేక్ బికారి,* హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

– *ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు,* హైదరాబాద్

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

సూర్యాపేట విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ యజమాన్య, ఎయిడెడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2017-18 విద్యాసంవత్సరానికి తొమ్మిదో తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులు, కేజీబీవీల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినులు ఎన్ఎస్ఐజీఎస్ఈ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి బి.వెంకటనర్సమ్మ సోమవారం తెలిపారు. ఉపకార వేతనాలను అంతర్జాలంలో హెచ్‌టీటీపీ://స్కాలర్‌షిప్స్.జీవోవి.ఇన్ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: 19 నుంచి 30ఏళ్ల లోపు నిరుద్యోగ యువకులకు బ్యాంకర్ల గ్రామీణ, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖాధికారి బి.వెంకట్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్ సర్వీసింగ్‌కు పదో తరగతి ఉత్తీర్ణత, అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ సెట్ వర్కింగ్‌కు ఇంటర్ పాస్, ఎలక్ట్రికల్, వ్యవసాయ పంపుసెట్ రిపేరుకు ఎస్సెస్సీ పాస్ లేదా ఫెయిల్, ఎంఎస్ ఆఫీస్ ఇంటర్ పాసుతో అర్హత కలిగి ఆసక్తి కలిగిన అభ్యర్థులు అంతర్జాలం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 13 నుంచి నవంబర్ 7 వరకు శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు 040 29709295, 60026351 చరవాణి నెంబరును సంప్రదించాలన్నారు.

వికలాంగులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలి

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: వికలాంగులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం ఖాసీం, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు గుద్దేటి ఎల్లయ్య మాదిగ అన్నారు. సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వికలాంగుల సంక్షేమనికి ప్రభుత్వం కృషి చేయాలని, ప్రతి వికలాంగుడికి అంత్యోదయ కార్డు, రూ.3,000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గిద్దె రాజేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి, యాతకుల రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్‌డే' (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

SVBC — ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee — ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

maa — ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **బిల్లా,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO SIMPLY THE BEST. — ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకం

కొర్రమీను, బొమ్మె చేపల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త కె.వీరాంజనేయులు సూచించారు. వీటిని గాలి పీల్చే చేపలు అంటారు. ఇవి అనుబంధ శ్వాసాంగాలతో గాలిని పీల్చుతుంటాయి. అందువల్ల నీటి బయట కూడా చాలా సమయం బతుకగలుగుతాయి. ఇవి మాంసాహార చేపలు. వీటిలో కొవ్వు, ముళ్ళు చాలా తక్కువ. మాంసకృత్తులు, ఇనుము, అయోడిన్, విటమిన్లు ఎ,డి,ఇ,కె తోపాటు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలు ఉండదు.

ఆహారపు అలవాట్లు: ఇవి బతికి ఉన్న జీవులను ఆహారంగా తీసుకోవడానికి ఇష్టపడతాయి. అనుబంధ ఆహారం కూడా వీటికి అలవాటు చేయవచ్చు. పిల్ల దశలో ఎక్కువగా జంతు సంబంధ ప్లవకాలను, లార్వాలను తింటాయి. ఫింగర్‌లింగ్ దశ, పూర్తిగా పెరిగిన చేపలు చిరుకప్పలను, చిన్న చిన్న చేపలను ఆహారంగా తీసుకుంటాయి. ఆహారాన్ని వేటాడి పట్టుకుని తినడం వీటికి ఇష్టం.



కొర్రమీను చేపలు

ప్రత్యుత్పత్తి: కొర్రమీను చేపలు జూన్-ఆగస్టు, నవంబర్-డిసెంబర్ మాసాల్లో సంతానోత్పత్తి జరుపుతాయి. ఇవి నీటిలో కలుపు మొక్కల మధ్య గుడ్లు పెడతాయి. గుడ్లు పెట్టడం, పిల్లల పరిరక్షణను ఆడ, మగ చేపలు కలిసి చేపడతాయి. గుడ్లు 1.2-1.5 మి.మీ. పరిమాణంలో పసుపు రంగులో ఉంటాయి. 24-35 గంటల్లో గుడ్ల నుండి పూర్తిగా ఎదగని చేప పిల్లలు వస్తాయి. గుడ్డు నుండి బయటికి వచ్చిన తొలిరోజు చేపపిల్ల 3.0-4.5 మి.మీ. పొడవు ఉంటుంది. 10 రోజుల్లో నారింజ రంగులోకి మారుతుంది. తరువాత శరీరం నలుపు, బూడిద వర్ణంలోకి మారుతుంది.

పెంపకం: కొర్రమీను చేపలను మోనోకల్చర్ (ఒకే జాతికి చెందిన చేపల పెంపకం) పద్ధతిలో పెంచుతారు. ఇవి అన్ని రకాల మంచినీటి కుంటల్లో పెరుగుతాయి. తక్కువ ఆక్సిజన్, తక్కువ లోతు ఉన్న నీటిలో కూడా వీటిని పెంచవచ్చు. నీరు పారే కాలువలు, పెద్ద జలాశయాల్లో కేజ్ చట్రాలను అమర్చి ఈ చేపలను విజయవంతంగా పెంచవచ్చు. చెరువులోని నీటిని తీసివేసి మళ్లీ చెరువును నింపే వసతి ఉన్నప్పుడు.. ఎక్కువ సాంద్రతలో చేప పిల్లలను వేసి అధికోత్పత్తి పొందవచ్చు. వేసిన చేప పిల్లల సంఖ్య, సరైన ఆహారం, నుంచి యాజమాన్య పద్ధతులను బట్టి ఉత్పత్తి ఉంటుంది. ఇవి సగటున 60-70 సెంటీమీటర్ల పొడవులో కనబడతాయి. సాధారణంగా 9 నెలల్లో 300-500 గ్రా., 11 నెలల్లో 500-800 గ్రా. తూకం పెరుగుతాయి. ఈ సైజు చేపలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది.

– న్యూస్‌టుడే, త్రిపురారం

పశుపోషణలో ఇప్పుడు చేపట్టాల్సిన చర్యలు

వర్షాకాలం పశుగ్రాసాలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారంగా అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాల్ని మిశ్రమపంటగా సాగు చేసుకోవటం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని సంగారెడ్డి పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రామారావు రాథోడ్ తెలిపారు. అధిక విస్తీర్ణంలో పశుగ్రాసాల్ని సాగు చేసుకుని వేసవి కాలానికి సైలేజి రూపంలో నిల్వచేసి భద్రపరుచుకోవాలన్నారు. ప్రస్తుతం పశుపోషణలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

- ★ వర్షాకాలంలో నీరు, మేత పరిసరాలు, వాతావరణం కలుషితమవటం, పశువులు ఈదురగాలులు, వర్షపు జల్లులకు గురికావటం, కొట్టాల్లో రొచ్చు, చెత్తాచెదారం చేరటం, నత్తలుండే ప్రదేశాల్లో మేపడం, జోరీగలు, గోమార్లు, దోమల సంఖ్య పెరగటం, వ్యాధిగ్రస్త పశువుల కళేబరాలను ఆరుబయట పడేయటం వల్ల పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, దొమ్మ తదితర అంటువ్యాధులు, జీర్ణాశయపు జలగవ్యాధి, కుందేటివెర్రి, థైలేరియాసిస్ వంటి వ్యాధులు కూడా సోకుతాయి. వ్యాధుల నివారణకు శుచి-శుభ్రత పాటించాలి. నీరు, మేత కలుషితం కాకుండా చూడాలి. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలి. పశువుల్ని దూర ప్రాంతాలకు తరలించకూడదు.
- ★ దోమలు, పేలు, మిన్నల్లులు వంటి బాహ్య పరాన్నజీవుల నిర్మూలనకు మందులు పిచికారీ చేస్తుండాలి. తడిసిన, కుళ్ళిన గడ్డిని పశువులకు మేపకూడదు. తప్పని పరిస్థితుల్లో ఎండబెట్టి మేపాలి. దాణా, పశుగ్రాసాలు తడిసి బూజు చేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలి.
- ★ పశువుల నీటి తొట్టిల్లో అయోడోఫర్, మెడిక్లోర్ వంటి మందుల్ని కలుపాలి. మురుగు నీరు వెంటనే పోయేలా చూడాలి.
- ★ ఉరుములు, మెరుపులు, వర్షపు జల్లుల సమయంలో పశువులను బయటకు వదలకూడదు.
- ★ వర్షాకాలంలో పాకల్లో తేమఎక్కువగా ఉంటే పుట్‌రాట్‌వంటి గిట్టల సమస్యలు ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఉత్పన్నమవుతాయి. కాబట్టి పాకల్లో నేలను పొడిగా ఉంచాలి. పుట్‌రాట్ చికిత్సకు మందులు వాడాలి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

చినుకు కురిసింది.. పుడమి మురిసింది..

నల్గొండ పట్టణంలో తిరుమలనగర్ సమీపంలో ఉన్న బక్కతాయి కుంట చెరువులో ఇష్టారీతిన మట్టి తవ్వకాలు జరిపారు. చెరువులో ఉన్న చెట్లు ఎండిపోయి మోడు బారి నిర్జీవంగా మారిపోయాయి.. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు చెరువులో కాస్తంత నీరు చేరటంతో చెట్లు మళ్లీ చిగురిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం ఈ చెరువు పరిసరాలు ఆహ్లాదం కలిగించేలా ఉన్నాయి.

- ఈనాడు, నల్గొండ














బీడుగా సాగర్ ఆయకట్టు...

★ సీపీఎం నేత జూలకంటి రంగారెడ్డి ★ సాగర్ వద్ద పెద్ద ఎత్తున నిరసన


డ్యాం వద్ద ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు, రైతులు

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే సాగర్ ఆయకట్టు బీడుగా మారుతోందని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. ఆల్మట్టి నుంచి శ్రీశైలం, సాగర్ జలాశయాలకు నీటి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం సాగర్ పిల్లర్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి గోదావరిపై ఉన్న శ్రద్ధ కృష్ణా నదిపై లేదన్నారు. అందుకు నిదర్శనమే ముఖ్యమంత్రి గోదావరి నది విషయంలో తరచుగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, కృష్ణా నది విషయంలో ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం నిర్వహించకపోవడమన్నారు. దేశంలోని ఎంతో మందికి అన్నం పెడుతూ అన్నపూర్ణగా పేరున్న సాగర్ డ్యాం నేడు కనిష్ఠ నీటి మట్టం కంటే తక్కువ ఉందన్నారు. సాగర్, శ్రీశైలం జలాశయాలకు నీళ్లు లేకపోవడానికి కారణంగా ఆల్మట్టి నుంచి రావల్సిన నీటి వాటా రాకపోవడమని తెలిపారు. నారాయణపుర్, ఆల్మట్టి జలాశయాలలో పూర్తి స్థాయిలో నీళ్లున్నా దిగువకు విడుదల చేయకుండా తమ అవసరాల కోసం ఎత్తిపోతల పథకాల ద్వారా వినియోగించుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావల్సిన నీటి వాటా కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం, కర్ణాటక ప్రభుత్వాలతో చర్చించి వెంటనే నీటిని విడుదల అయ్యేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం రాష్ట్రప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సుదర్శన్‌రావు, సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, శ్రీశైలం, నాగేశ్వరరావు, డబ్బికార్ మల్లేష్, సర్వయ్య, మట్టయ్య, సలీం, నాగార్జున, హషీం, ఆవుతా సైదులు, కొండేటి శ్రీను, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రమీల, ప్రభావతి మరియు సాగర్ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.


జలాశయం వద్ద సీపీఎం నాయకులు, రైతులు

తరలివచ్చిన రైతులు, సీపీఎం కార్యకర్తలు

సోమవారం సాగర్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ జిల్లా, ఖమ్మం జిల్లా నుంచి వందలాంది మంది రైతులు తరలివచ్చారు. ఉదయం 11 గంటల వరకు వచ్చిన రైతులు పైలాన్ పిల్లర్ వద్ద రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, పాటలు పాడారు. మధ్యాహ్నం 1 గంట సమయంలో సీపీఎం ముఖ్యనాయకుల ప్రసంగాలు పూర్తి కాగానే సీపీఎం కార్యకర్తలు, రైతులు ర్యాలీగా డ్యాం వద్దకు వెళ్లారు. డ్యాంపైకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఎడమ మట్టి కట్టపై నుంచి వెళ్లాలని ప్రయత్నం చేశారు. అక్కడ కూడా పోలీసులు అడ్డుకోవడంతో సీపీఎం కార్యకర్తలు గేటును తోసుకొని మట్టికట్ట మధ్యలో ఉన్న చిల్డ్రన్ పార్కు వద్ద నుంచి జలాశయంలోకి వెళ్లారు. అక్కడ రైతులు, సీపీఎం నాయకులు తమతో తెచ్చిన ఆహారాన్ని తిని కృష్ణా నదిలోని నీటితాగి అక్కడ కూడ కొంతసేపు నిరసన వ్యక్తం చేశారు.

భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు: సోమవారం సాగర్ సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ డీఎస్పీ రాంగోపాల్‌రావు ఆధ్వర్యంలో వంద మందికిపైగా సివిల్ పోలీసులు, డ్యాం భద్రత సిబ్బందిని బందోబస్తుకు వినియోగించారు. బందోబస్తులో సాగర్, హాలియా సీఐలు ఆదిరెడ్డి, పార్థసారథి, ఎస్ఐలు గౌరునాయుడు, శ్రీనివాసు ఏఎస్సైలు రాజు, సుధాకర్‌రెడ్డి, ఎల్లయ్య, డ్యాం భద్రతాధికారి అప్పాజీ, కృష్ణయ్య, ఏఎస్ఐ శ్రీనివాసు, ఎస్బీ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. విధి నిర్వహణకు వచ్చిన శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్ అనంతయ్య సొమ్మసిల్లి పడిపోయారు. అక్కడున్న పోలీసుల సపర్యలు చేశారు.

సీపీఎం నాయకులపై కేసు నమోదు

నాగార్జునసాగర్ పోలీసులు సోమవారం సీపీఎం నాయకులపై కేసు నమోదు చేశారు. సాగర్ ఎస్ఐ గౌరునాయుడు మాట్లాడుతూ సోమవారం సాగర్ వద్ద సీపీఎం నాయకులు అనుమతి లేకుండా ఎడమ మట్టికట్టపైకి ప్రవేశించినందుకుగాను పార్టీ ముఖ్యనాయకులైన జూలకంటి రంగారెడ్డి, తమ్మినేని వీరభద్రం, సుదర్శన్‌రావు, సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డిలతోపాటు మరో 20మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కుట్టు శిక్షణతో మహిళల్లో ఆత్మవిశ్వాసం

ఏఎస్ నారాయణ


శిక్షణ పొందిన మహిళకు ధ్రువపత్రాన్ని అందజేస్తున్న డాక్టర్ నారాయణ

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: కుట్టు శిక్షణతో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఏఎస్ నారాయణ తెలిపారు. స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ సౌజన్యంతో సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణ పొందిన 150 మంది మహిళలకు సోమవారం ఆయన చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏఎస్ నారాయణ మాట్లాడారు. తాను నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తినని, తన తల్లి కష్టపడి పనిచేస్తూ పట్టుదలతో నన్ను చదివించడంతో ఉన్నత స్థాయికి రాగలిగానని తెలిపారు. ఫ్లోరిన్ సమస్యగల గ్రామాలను ఎంపిక చేసుకొని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సహకారంతో కుట్టు, అల్లికలు, కంప్యూటర్ కోర్సుల్లో మహిళలకు, నిరుద్యోగ యువజనులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాంకుడోతు బుజ్జినాయక్, ఎంపీడీవో సరస్వతి, తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్, ఏర్పుల అంజమ్మ, వడ్డపల్లి గోపమ్మ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ, పద్మావతి, చిలువేరు హరిప్రసాద్, యాదయ్య పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన శిక్షణ పొందిన మహిళలు

1995 నుంచి ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశాం

డాక్టర్ కిషోర్‌రెడ్డి, ఎస్ఆర్‌టీ గ్రామీణ సంస్థ డైరెక్టర్

ప్రభుత్వం ద్వారా 1995లో ఏర్పాటైన తమ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. గ్రామీణ వృత్తులు అభివృద్ధి చెందినట్లయితే నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. శిక్షణ పొందిన మహిళలు తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకునేందుకు ఉచితంగా శిక్షణ పొందడానికి అవకాశం కల్పిస్తాం.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

సాయిలక్ష్మి, ఎస్ఆర్‌టీ గ్రామీణ సంస్థ అసోసియేట్ ప్రొఫెసర్

మహిళలు తమ శక్తి యుక్తులతో, ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి. ప్రస్తుతం కాలంలో ఎంబ్రాయిడరీ చేసిన వస్త్రాలకు, చీరలకు, కుట్టు అల్లికలకు మంచి ఆదరణ పెరిగింది. అధునాతన పద్ధతిలో వస్త్రాలను తయారు చేసి మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి.

ఫ్లోరోసిస్ మృతుడి కుటుంబానికి పరామర్శ

మర్రిగూడ: మండలంలోని అంతంపేట గ్రామంలో ఇటీవల ఫ్లోరిసిస్‌తో మరణించిన దాసరి దుర్గయ్య కుటుంబాన్ని సాయి ఓరల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ ఏఎస్ నారాయణ సోమవారం పరామర్శించారు. దుర్గయ్యకు గతంలో నారాయణ శస్త్ర చికిత్స చేయించగా నడవగలిగాడు. అనంతరం దుర్గయ్యకు ఆయన పశువులు, మేకలను జీవనోపాధికి కొనిచ్చారు. ఇటీవల వ్యాధి తీవ్రత ఎక్కువ కావడంతో దుర్గయ్య మరణించారు. దుర్గయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో ఫ్లోరోసిస్ బాధితులను కలుసుకొని వివరాలు తెలుసుకున్నారు. ఈ గ్రామాన్ని దత్తత తీసుకొని ఆయన ఫ్లోరోసిస్ బాధితులకు ఉచిత వైద్య శిబిరాలు, శస్త్ర చికిత్సలు చేయించారు. ఆయనవెంట హరిప్రసాద్, గ్రామస్థులు న్నారు.